అశోకా శాండల్ పౌడర్
ఫేస్ టాల్కం - ఆల్ పర్పస్ పౌడర్లు
ఉత్తమమైన ప్రైమాన్ నందనముతో తయారు చేయబడినవి. వీటిని ఉపయోగించిన, దినమంతయూ దేహమును చల్లగా నుంచి, దేనివి వాసన తెలియనివ్వవు. ముఖ్యముగా మొటిమలు, చెమటగుల్లలు, ఏగైరా చర్మవ్యాధులను ఉపశమింపచేయును.
విజయా కెమికల్స్,
మద్రాస్ - 7

VISALAANDHRA Phone 6375 ఉదయం Regd. No. A. 203

విశాలాంధ్ర

సంపుటి 17, సంచిక 25 | విజయవాడ 6—5—1967 శనివారం | [6 పేజీలు 12 పై.

అజంతా
ఆభరణములు ధరించండి.
FREE CATALOGUE.
అజంతా గోల్డ్ కవరింగ్ వర్క్స్ విలకలపూడి (గం) ఆంధ్ర ప్రదేశ్

కేంద్రం అవునన్నా, కాదన్నా బీహారులో భూమిశిస్తురద్దుఖాయం

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్‌తో చర్చల తదుపరి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రకటన

కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ స్థాపన: మధ్యంతర నినాదం ప్రాధాన్యం

'విశాలాంధ్ర'కు యిచ్చిన ప్రత్యేక గోష్ఠిలో భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజేశ్వరరావు వివరణ

[విశాలాంధ్ర ప్రత్యేక విలేకరి]

విజయవాడ, మే 5

భారత దేశంలో నాల్గవ సార్వత్రిక ఎన్నికల అనంతరం ఏర్పడిన 'రాజకీయ శూన్యత' (పొలిటికల్ వ్యాక్యూమ్) దృష్ట్యా కేంద్రంలో 'కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమప్రభుత్వం'అనే మధ్యంతరపు కొత్తనినాదాన్ని కమ్యూనిస్టుపార్టీ రూపొందించవలసివచ్చిందని భారత కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు నిన్న ఇక్కడ వివరించారు.

'విశాలాంధ్ర' విలేకరి కిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో శ్రీ రాజేశ్వరరావు నేటి దేశ పరిస్థితిని వివరించారు.

దేశంలో ఎవరూ ఊహించనంత వేగంగా కాంగ్రెస్ సంస్థ పచ్చిన్నమై పోతున్నది. ఈ పరిస్థితిలో కేంద్రంలో మితవాదమిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించాలనే ప్రయత్నం ప్రారంభమైంది. ఈ ప్రయత్నాన్ని మమ్ము చేసే 'కేంద్రంలో' సామ్రాజ్యవాదాన్ని, గుత్త పెట్టుబడిదారులను, ఫ్యూడల్ శక్తులను వ్యతిరేకించే స్వతంత్రశక్తి కనీస ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ఆమోదించి జరుగబోతున్న కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించ వలసిన అవసరం చోటుచేసుకున్నదని అయన అన్నారు.

శ్రీ రాజేశ్వరరావు 'విశాలాంధ్ర' విలేకరి కిచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో పూర్తి వారం ఇది:

ప్రశ్న: భారత కమ్యూనిస్టుపార్టీ తృతీయ సమితి ఇటీవల కలకత్తాలో సమావేశమై 'కేంద్రంలో కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వ స్థాపన తక్షణ కర్తవ్యమని తీర్మానించిందెగదా. ఈమిశ్రమ ప్రభుత్వంలో ఏ ఏ రాజకీయ ఎజెండా చేరడానికి అవకాశం వుంది?

జవాబు: ఈ కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వంలో వామపక్షాలు, ఇంగ్లీ కాంగ్రెస్, డి.ఎమ్.కె. వంటి ప్రజాతంత్ర పక్షాలు, కనీస ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ఆమోదించే ఇతర పార్టీలు, త్వరితంగా పచ్చిన్నమై పోతున్న కాంగ్రెసు నుంచి బయటకు వచ్చే కొన్ని స్వేచ్ఛా శక్తులు చేరే అవకాశం వుంది.

ప్రశ్న: కాంగ్రెసు అధికారం నుంచి తొలగించడానికి కమ్యూనిస్టుపార్టీ పైకం తొందరపాటు ఎందుకు? అసలు మనదానికి లోనవుతున్నదన్న విమర్శను మీ సమాధానం ఏమిటి?

జవాబు. మొదటిసమయం: భారతదేశంలో నాల్గవ సార్వత్రిక ఎన్నికల అనంతరం ఒక సరికొత్త పరిస్థితి ఉత్పన్నమైంది. దేశంలోని మొత్తం 16 రాష్ట్రాలలోను 8 రాష్ట్రాలలో కాంగ్రెస్ ఓడిపోయి, కాంగ్రెసేతర ప్రభుత్వాలు ఏర్పడినవి.

కాంగ్రెస్‌పార్టీ పచ్చిన్నమైపోతున్నది. దీనివల్ల 'రాజకీయ శూన్యత' (పొలిటికల్ వ్యాక్యూమ్) ఏర్పడుతున్నది. అందుచేత కేంద్రంలోనూ కొన్ని సెక్టరు కాంగ్రెసు నుంచి బయటకు వచ్చేటం. కాంగ్రెసు పైనాటికి కావడంవంటి పరిస్థితి ఏర్పడుతున్నది. కేంద్రంలోనూ కాంగ్రెసు గద్దెదిగింది. కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వం ఏర్పడాలనే ఆకాంక్షను ప్రజలు వెలిబుచ్చుతున్నారు.

ఈ పరిస్థితిలో కాంగ్రెస్ పెత్తందారుల అధిపత్యానికోసరం పక్షాన, కాంగ్రెసులోపల గల అభివృద్ధినిరోధక శక్తులతో కలసి, 'కాతిముపడుతుంది' అని మధ్యంతరంగా ఒక అభివృద్ధినిరోధక ప్రభుత్వాన్ని ప్రకటించి, ఎన్నికలలో పెట్టుబడిదారీ ప్రజాస్వామ్య పక్షాలు, అధివ్యక్తకర శక్తులు పుంజుకొనకుండా అరికట్టి, అణచివేయడానికి ఎత్తుగడలు జాగ్రత్తచేస్తున్నారు.

అందువల్ల ఈప్రయత్నాన్ని నిర్మూలించడానికి, కనీస ప్రజాతంత్ర కార్యక్రమం ప్రతిపాదికపై కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచవలసిన అవసరం ఎన్నింటి కంటే ఇందులో అవకాశవాదం ఏమీలేదు. ఎన్నికల అనంతరం ఎవరూ ఊహించని విధంగా ఏర్పడిన ఈ కీలక పరిస్థితులలో ప్రజాతంత్ర శక్తులన్నీ ఒకటిగా తెలుపవలసిన అవసరాన్ని గుర్తించి, ఈ పరిస్థితిని సద్వినియోగపరచడానికి ఈ నినాదం ఒక ఆయుధంగా ఉపయోగపడుతుంది.

ప్రశ్న: అయితే, కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వంలో జనసంఘం, స్వతంత్రపార్టీలకు స్థానం వుంటుందా?

జవాబు: కనీస ప్రజాతంత్ర కార్యక్రమాన్ని ఆమోదించే అన్ని పార్టీలకు ఇందులో స్థానం వుంది. పై రెండు పార్టీలు కూడా తమ విధానాలలో అభివృద్ధి నిరోధకమైన కొన్నింటిని వదులుకోవడానికి ఇవి కూడా కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ ప్రభుత్వంలో చేరటం సాధ్యపడుతుంది.

ఉదాహరణకు బీహారులో జనసంఘం ఆహార సమస్యపరిష్కారానికి స్వేచ్ఛా వ్యాపారం అవసరమనే తమ పాలసీని వదులుకొని, ధాన్య సేకరణ, ఆహార ధాన్యాలలో ప్రభుత్వ వ్యాపారం అనే ఐక్యసంఘటన సూత్రాన్ని ఆమోదించవలసివచ్చింది. అలాగే ఉత్తర రెండవ ప్రాంతీయ భాషగా పుంజాబీనే తమ సూత్రాన్ని కూడా జనసంఘం వదులుకొనవలసివచ్చింది. ఐక్యసంఘటన కార్యక్రమంలో గోవధ నిషేధ సమస్యను చేర్చాలనే పట్టుదలను జనసంఘం విరమించుకొన్నది. ఇలాగే ఉత్తరప్రదేశ్ పంజాబ్‌లలో కూడా జనసంఘం తన విధానాలలో కొన్నింటిని మార్చుకొన్నది.

కాబట్టే, బీహారు, ఉత్తరప్రదేశ్,

(మిగతా 2 వ పేజీలో)

మార్క్సిస్టుపార్టీలో పిడివాదముతా విజృంభణ: కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలపై దాడి?

శ్రీ పోతరాజుపై తీసుకొన్న క్రమశిక్షణచర్య ఆంతర్యం

('విశాలాంధ్ర ప్రత్యేక విలేఖరి')

కలకత్తా, మే 5

కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాల పట్ల అవలంబించవలసిన వైఖరి విషయంలో మార్క్సిస్టుపార్టీ నాయకులలో తీవ్రమైన విభేదాలు పొడచూపినట్లు తెలుస్తున్నది.

కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలను కూలద్రోయడానికి కాంగ్రెస్ నాయకులు తలపెడుతున్న ప్రయత్నాలను ఎత్తిచూపించి, ఈ ప్రభుత్వాలను కాపాడుటకు, ప్రజా దుర్భర జీవితాన్ని కొంతవరకైనా దూరపర్చాలని శ్రీ యు.టు. సంబూద్రిపాద్, జ్యోతిబాసు, హరికిషన్ సింగ్, యూసఫ్. ఎస్. కె. గోపాలన్, కోనార్ వంటివారు గట్టిగా అభిప్రాయపడుతున్నారు. కాగా, మార్క్సిస్టులలో పిడివాద ముతా నాయకులైన ప్రమోద్‌దాస్‌గుప్తా, సుందరయ్యవంటివారు 'కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రభుత్వాలు ఎక్కువకాలం నిలవలేవు. నిలవబోవు. ఈ ప్రభుత్వాలలోని ఇతర పార్టీలను రంగంలోని పిడివాదపై సంతతంగా కూలద్రోయాలి అనే వైఖరిని చేపట్టినట్లు తెలుస్తున్నది.

ఇటీవల రాష్ట్రపతి పాలనకు చెందిన పరిణామాలు కొనసాగుతున్నకలకత్తా మార్క్సిస్టు అగ్రనాయకులందరికీ కలుపు కొని సంప్రదింపులో మార్క్సిస్టులలోని ఈ ఖచ్చితమైన వైఖరి స్పష్టంగా వెల్లడైంది. కమ్యూనిస్టుపార్టీ పై యు వ్యవహారాన్ని కేంద్రం ముతా తుదలో తిరిగి ప్రారంభించే అవకాశం కలుగుతుంది.

దారతదేశంలో "పిడివాద మార్క్సిస్టు పార్టీ అనేది లేదు పిడివాద మార్క్సిస్టులూ కొందరు వున్నారు 'లేదనే ఎత్తుగడ' అంటూ ఎకింగ్ కేడిమో ఇటీవల ప్రారంభించిన

(మిగతా 2వ పేజీలో)

3½ కోట్లమందికి కరువు

బీహారులోని 5 కోట్లమంది ప్రజలలో 3½ కోట్లమంది క్షామం వలన అనావృష్టి వలన నేడు భీకరమైన పరిస్థితిలో ఉన్నారనీ ఈ సమావేశంలో చర్చలను ప్రారంభిస్తూ శ్రీ రాహుల్ తెలియజేశారు. ఈ క్షామనివారణకు చర్యలు, రెమిషన్లు యివ్వడానికి, విద్యార్థులకు మూడునెలలవరకు ఫీజు రద్దు చేసేందుకు ఈ మొత్తాలను ఖర్చుచేయవలసిన అవసరం వున్నది అన్నారాయన.

గంజాయి పండించే ప్రాంతాలకు అదనపు మొత్తాలు కేటాయించవలసినదిగా సూచించినట్లు శ్రీ రాహుల్ తెలియజేశారు. పాంచన్నరిక ప్రణాళికకు రు 86 కోటు సహాయం అడిగామనీ అయితే ఈ విషయంలో కూడా ఆశాజనకమైన అభివృద్ధి ఏమీ జరగలేదని అన్నారు.

విద్యుచ్ఛక్తి, ఇరిగేషన్ శాఖామంత్రి శ్రీ చంద్రశేఖర్‌సింగ్ రెవెన్యూ మంత్రి శ్రీ ఇంద్రదీప్‌సింగ్, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ కృష్ణసింగ్, స్థానిక స్వపరిపాలనాశాఖ మంత్రి భోలా ప్రసాద్‌సింగ్ చర్చలలో పాల్గొన్న వారిలో ఉన్నారు.

ప్రదేశ్ వ్యవసాయ కార్మిక మహాసభకు ప్రభుత్వ క్షేత్రాలనుంచి కార్మికులు హాజరు

హైదరాబాదు, మే 4

ఈ నెల 13, 14 తేదీలలో పెదవడ్లపూడిలో జరుగనున్న ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం 8 వ మహాసభలో పాల్గొనడానికి ప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ క్షేత్ర కార్మిక సంఘం నిర్ణయించిందని ఆ సంఘం అధ్యక్షుడు, కార్యదర్శులు శ్రీయుతులు ఎ. బాలిరెడ్డి, సి. ఆర్. వల్లభన్‌లు నేడిక్కడ ఒక ప్రకటన చేశారు.

పెదవడ్లపూడిలో 1400 మంది ప్రతినిధులలో జరుగనున్న ఈ మహాసభ చారిత్రాత్మకమైనదని వారు తమ ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వోద్యోగులకు లభిస్తున్న సౌకర్యాలన్నీ ప్రభుత్వ వ్యవసాయక్షేత్ర కార్మికులకు లభించడం లేదనీ తమ వేతనం చాలా తక్కువనీ తెలిపారు.

అహార ఉత్పత్తి పెరుగుదలకు పరిశోధన చాలా అవసరమని, ఇలాంటి ప్రముఖమైన రంగంలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ శాఖలలో ఉద్యోగులకన్నా తక్కువ వేతనాలిస్తున్నారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

వ్యవసాయ క్షేత్ర కార్మికులను పర్మనెంటు చేయాలని, ఇతర సౌకర్యాలను కలగజేయాలని వారు డిమాండ్ చేశారు.

బ్రాంచి యూనియన్‌లు సమావేశాలు జరిపి ప్రతి యూనియన్ నుంచి 5 గురు ప్రతినిధులను ఎన్నుకొని వ్యవసాయ కార్మిక మహాసభకు ఎక్కువమంది ప్రతినిధులను పంపాలని అధ్యక్ష, కార్యదర్శులు విజ్ఞప్తి చేశారు. (వి.వి.)

ఐక్య సంఘటనకు ద్రోహం చేస్తే పంజాబ్ ప్రజలు సహించని స్థితి

చండీఘర్, మే 5

పంజాబ్‌లో ఐక్యసంఘటన కాపాడవలసిన పక్షంలో నిష్క్రమించి కాంగ్రెస్‌లో చేరిన శాసనసభ్యులు శ్రీ బలదేవ సింగ్‌కు 1500 మంది ప్రజలు నేడిక్కడ తగిన శాస్తి జరిపారు.

కాంగ్రెసు హోమ్‌మంత్రి శ్రీ ప్రభోద్‌చంద్ర కాదులోనుంచి దిగిన శ్రీ బలదేవ సింగ్ అమెంట్సీ హాలులోకి అకస్మాత్తుగా వెళ్లగా అక్కడ చేరిన ప్రజలు అతనిని పట్టుకొని కొట్టారు.

యు.పి. ఐక్యసంఘటన ప్రభుత్వానికి మార్క్సిస్టు మద్దతు ఉపసంహరణ

లక్నో, మే 4

ఉత్తరప్రదేశ్ ఐక్యసంఘటనలో ఇంతవరకూ భాగంగా వుంటూ, మంత్రి వర్గాన్ని నడుపుతున్న మార్క్సిస్టుపార్టీ ఈ సంఘటనతో తెగతెంపులు చేసుకోవడానికి నిర్ణయించింది.

మార్క్సిస్టుపార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గం నిన్న సమావేశమై ఈ నిర్ణయం చేసింది.

ఐక్యసంఘటన ప్రభుత్వ రాజకీకరణ విధానానికి కార్యదర్శివర్గం తన ప్రాతిపదికపై వ్యక్తం చేసింది. అందుకు ఉమ్మడిగా అంగీకరించిన ఐక్యసంఘటన కనీస కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు జరపడం లేదని మేము భావించింది.

ఉత్తరప్రదేశ్‌లో మార్క్సిస్టుపార్టీతరపున ఒకే ఒక సమ్మిళిత శాసనసభ్యుడు ఎన్నికైన విషయం పాఠకులకు విదితమే.

ప్రత్యామ్నాయ ఆర్థిక వనరుల సేకరణపై భిన్నాభిప్రాయాల ఫలితంగా చర్చలవాయిదా

పాట్నా, మే 4

కేంద్ర ప్రభుత్వం అవునన్నా, కాదన్నా బీహారు ఐక్య సంఘటన ప్రభుత్వం రాష్ట్రంలో భూమిశిస్తురద్దు ప్రతిపాదనను అమలు జరిపించి తీరుతుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీ ఠాకూర్ నేడిక్కడ అన్నారు

రాష్ట్ర ఆర్థిక వనరుల గురించి భారత ఉప ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్‌కి ఐక్య సంఘటన అధికారులకు మధ్య రెండు గంటలపాటు భూమిశిస్తు రద్దు సమస్యపై నేడిక్కడ జరిగిన సంభాషణలలో ఎట్టి ఏకాభిప్రాయమూ కుదరలేదు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ అభిప్రాయం ఏదైనప్పటికీ రాష్ట్రంలో భూమిశిస్తు రద్దుచేయడానికే ఐక్యసంఘటన ప్రభుత్వం కృతనిశ్చయమై ఉందని బీహారు ఉప ముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ ఈ సంభాషణల అనంతరం పత్రికాగోష్ఠిలో తెలియజేశారు.

భూమిశిస్తు రద్దు విషయమై ఉపప్రధాని ఉపముఖ్యమంత్రి భిన్నాభిప్రాయాలను కల్గి ఉన్నప్పటికీ బీహారు క్షామబాధితుల ప్రాణాలను కాపాడే విషయంలో పూర్తి ఏకాభిప్రాయానికి వచ్చారు.

బీహారు క్షామబాధితులకు ఆహారాన్ని అందించడానికి కేంద్రప్రభుత్వం చేయగల్గినదంతా చేస్తుందని శ్రీ మురార్జీ హామీయిచ్చినట్లు ఉపముఖ్యమంత్రి తెలియజేశారు.

భూమిశిస్తు రద్దుచేసిన పక్షంలో ప్రత్యామ్నాయ ఆర్థిక వనరులను కనుగొనడం విషయంతోసహా అనేక అంశాలపై చర్చించేందుకు సమావేశంలో పరిశీలించడం జరిగిందని శ్రీ ఠాకూర్ అన్నారు.

వ్యవసాయాదాయపు పన్ను పునర్వ్యవస్థీకరించడం, అమ్మకం పన్ను స్థానంలో కేంద్ర ఎక్సైజు పన్నులను ప్రవేశపెట్టడం, బీహారు నుంచి పైకి ఎగుమతి అయ్యే పారిశ్రామిక సరకులపై పన్ను విధించు. కేంద్రానికి రాష్ట్రం చెల్లించవలసిన బకాయిలపై మారుబోరియమ్ మున్నగు విషయాలను గూడా చర్చించారు.

ఈ అన్నివిషయాలపైన ఎటువంటిఏకాభిప్రాయం రానందున చర్చలు అసంపూర్తిగా ముగిశాయి.

గౌహతిలో బియ్యానికి కటకట

5 వేలమంది రైల్వే కార్మికుల ఇనుమడి ప్రదర్శన

గౌహతి, మే 5

ఇక్కడకు సమీపంలోని సులిగామోలోగల ఈశాన్య సరిహద్దు రైల్వే కేంద్ర కార్యాలయంలో పనిచేస్తున్న మొత్తం అయిదు వేల మంది ఉద్యోగులు నేటి ఉదయాన బయటకు వచ్చి, జనరల్ మేనేజరు ఆఫీసు ముందు బైఠాయించి, బియ్యం రేషన్ తగినంతగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

నిన్న మధ్యాహ్నం మూడు వేలమంది ఉద్యోగులు ఇలాంటి ప్రదర్శనలే మూడు గంటలపాటు జరిపారు.

గౌహతిలో బియ్యం ధర విపరీతంగా పెరిగింది. వారానికి తల ఒకటికి అరకిలో రేషన్‌బియ్యం మాత్రమే సరఫరా చేస్తున్నారు.

గత రెండువారాలలోను మార్కెట్టులో గోధుమపిండి, పంచదార అపూర్వమవుతూ పోయాయి.

బీహారు కాంగ్రెస్ నాయకులపై తీవ్ర విమర్శలు

పి. సి. పి. సమావేశంలో

పాట్నా, మే 3

జనరల్ ఎన్నికల్లో కాంగ్రెసు పరాజయాలకు కారణాల గురించి పరిశీలించడానికి నేడిక్కడ సమావేశమయిన బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీలో, కాంగ్రెస్ పార్టీ అధిష్ఠాన వర్గంమీద తీవ్ర విమర్శలు చెలరేగాయి

బీహార్ శాసనసభలో ప్రస్తుత ప్రతిపక్ష నాయకుడు, మాజీ ఇరిగేషన్ మంత్రి శ్రీ మహేష్ ప్రసాద్ నిన్న మాట్లాడుతూ కేంద్రం బలహీనత కారణంగా బీహార్ కాంగ్రెసేతర ప్రభుత్వానికిదారి తీసిందనీ, అదుపాలేకుండా పోయిందనీ అన్నారు.

ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయంపొందితే, అది ప్రజాస్వామ్యానికి విజయమని కాంగ్రెస్ కేంద్ర నాయకులు చేసిన ప్రకటనలను ఆయన అవహేళన చేశారు. "కేంద్రంలో మాకు ప్రతికూలమైనట్లే అప్పుడే వ్యాఖ్యానాలు ఈ అధిష్ఠానవర్గ నాయకులు చేస్తే చూడాలని నాకుంది అని శ్రీ నిన్హా అన్నారు.

ఆకలి చావులే సంభవిస్తే బీహార్ పరిపాలనా దాయిత్వాన్నంతటినీ కేంద్రం స్వాధీనం చేసుకుంటుందని ప్రచారం ఇందిరాగాంధీ తనని, ముఖ్యమంత్రి నాహాను బెదరించారని నిన్హా తెలిపారు.

"ఇప్పుడు పేదలు ప్రజలు బీహార్‌లో చనిపోతున్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమి చేస్తున్నది." అని ప్రశ్నించారు.

రాష్ట్రంలో దిగజారిపోతున్న శాంతి భద్రతల పరిస్థితిని పరిశీలించడానికి కేంద్రం ఒక కమిషన్‌ను నియమించాలని అన్నారు.

కాంగ్రెసేతర ప్రభుత్వం కరువు పరిస్థితిని ఎదుర్కొనటంలో విఫలమయ్యిందని చెప్పారు.

కలకత్తాలో మోహానికి వాల్పడిన పోలీసుల అరెస్టు

కలకత్తా, మే 1

కలకత్తాలో ప్రజలను మోసగించి డబ్బు పోగుచేసేవారికి అనేకమంది పోలీసులు నేడు అరెస్టు చేయబడ్డారు.

రాష్ట్రరాజకీయాలలో రానున్న పరిణామాలు

రాష్ట్రపతి ఎన్నిక సమస్యపై కాంగ్రెసు పంతాల లుకలుకలు

('విశాలాంధ్ర' ప్రత్యేక విలేకరి)

హైదరాబాద్, మే 5

రాష్ట్రపతి పదవికి రేపు జరుగనున్న ఎన్నికలలో ఆంధ్ర కాంగ్రెస్ రాజకీయాలలో కొత్త పరిణామాలు సంభవించి ఇక్కడి రాజకీయ పరిశీలకులు ఊహిస్తున్నారు.

ఎన్నికలకు ముందు ఆంధ్ర కాంగ్రెస్‌లో ఏర్పడిన 'అయోధ్య' 'మథుర' వర్గాలు రెండింటిలోను ఇక చీలికలు తప్పనట్టే తోస్తున్నది.

సమోధ్యవర్గానికి సంజీవయ్య, సుబ్బారెడ్డి ద్రోహం

'సమోధ్య'వర్గ నాయకులైన కేంద్రమంత్రి శ్రీ సంజీవయ్య రాష్ట్రమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి తమపర్యటనకి ప్రోత్సహించిన ముఖ్యమంత్రి గోపాలు క్రింద చేరడానికి అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు.

తిరుపతి పార్లమెంటరీ నియోజక వర్గం నుంచి లోక్‌సభకు ఎన్నికైన కాంగ్రెస్ సభ్యులచేత రాజీనామా యిప్పించి అక్కడినుంచి శ్రీ సంజీవయ్యను పార్లమెంటుకు పంపించడానికి కేంద్రమంత్రివర్గంలో ఆయనకు స్థానం కల్పించడానికి ఏర్పాట్లన్ని జరిగిపోయినట్లు తెలుస్తున్నది.

అందుకే శ్రీ సంజీవయ్య ఇప్పుడు హైదరాబాద్‌లో మకాంపెసి, ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డితో కలిసి సమోధ్యవర్గంలోని శాసన సభ్యులలో సాధ్యమైనంత ఎక్కువమందిచేత రాష్ట్రపతి ఎన్నికలో శ్రీ జాకీర్ హుస్సేన్‌కు ఓటు చేయించడానికి నానా తంటాలు పడుతున్నారు. పోతే శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి యింతకుముందే ముఖ్యమంత్రి ఎనుట 'తెల్ల కెండా' ఎత్తివేశారు.

శ్రీ సంజీవయ్య, శ్రీ ఎ.సి. ల ప్రవర్తనను సమోధ్య వర్గంలోని మిగతా ముఖ్యులు తీవ్రంగా నిరసిస్తున్నట్లు తెలుస్తున్నది.

అయోధ్యవర్గంలో బీటలు

ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి మరి పరిస్థితి కూడా ఏమంతగా గుండెగా లేదు. దానిలో కూడా బీటలు ప్రారంభమయ్యాయి. ఎ.సి.ని మంత్రి వర్గంలో చేర్చుకోకుండ ముఖ్యమంత్రుల పదవులు కొందరు, ఆశించిన మంత్రి పదవులు లభించక నిరాశ చెందిన మరికొందరు తగిన సమయం చూసి, శ్రీ బ్రహ్మానందరెడ్డికి వాతలు పెట్టడానికి నిర్ణయంగా వున్నట్లు తెలుస్తున్నది.

పి. డి. పి. లో చీలిక

శ్రీ బ్రహ్మానందరెడ్డివర్గం అంజయ్యలతో

(మిగతా 2 వ పేజీలో)

డి. ఎ. పెంపును వాయిదా వేస్తూ కేంద్రం నిర్ణయం

న్యూఢిల్లీ, మే 5

కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని పెంచే సమస్యను ప్రస్తుతానికి వాయిదా వేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

వస్తువుల మార్కెట్లలో ధరల సూచీ 10 పాయింట్లకు పైగా పెరిగిన పక్షంలో కరువు భత్యాన్ని పెంచాలన్న సూత్రాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటి ప్రకటన పెట్టింది. ఈ సూత్రం ప్రకారం గత జనవరి మాసంలోనే కేంద్ర ప్రభుత్వోద్యోగుల డి, ఏ, పెంచవలసి వుంది.

ఒక నెల రోజులలో డి. ఏ. సమస్యపై గజేంద్ర గాడ్గిల్ కమిషన్ నివేదిక ప్రభుత్వానికి అందనున్నందున తాను ఈ పని చేస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం సాకు చూపుతున్నది.

డి.ఏ. పెంపుదలను ఇలా వాయిదా వేయటం పట్ల కేంద్ర ప్రభుత్వోద్యోగుల సంఘాల ప్రతినిధులు తమ తీవ్ర నిరసనను ప్రభుత్వానికి తెలిపారు.

రాజస్థాన్‌నుండి హెచ్. సి. మాథుర్ ఎన్నిక

జైపూర్, మే 5

రాజస్థాన్ శాసనసభనుండి రాజ్యసభకు జరిగిన ఎన్నికల్లో మూడో రెండుస్థానాలను కాంగ్రెస్ పార్టీయే గెలుచుకొన్నది.

కాంగ్రెస్ అభ్యర్థి మాజీ స్పీకర్ శ్రీరామ్‌జాస్ మిశ్రాకు 109 ఓట్లు రాగా సంయుక్త సోషలిస్టు అభ్యర్థికి 61 ఓట్లు వచ్చాయి.

మరో కాంగ్రెసు అభ్యర్థి శ్రీ హెచ్. సి. మాథుర్ 5 ఓట్ల మెజారిటీతో రాజ్యసభకు ఎన్నికయ్యారు. ఆయనకు 92 ఓట్లు రాగా సంయుక్తసోషలిస్టు అభ్యర్థి శ్రీ కలి బెనర్జీకు 87 ఓట్లు వచ్చాయి. మరొకటి ఓట్లు చెల్లలేదు.

రాష్ట్రపతి ఎన్నిక హైదరాబాద్‌లో ఏర్పాట్లు

హైదరాబాద్, మే 4

మే 6 వ తేదీన జరిగే రాష్ట్రపతి ఎన్నిక సందర్భంలో పోలింగ్ ఉదయం 10 గంటల నుంచి, సాయంత్రం 4 గంటల వరకు, రాష్ట్ర శాసనసభ భవనాలలోని కమిటీహాల్‌లో జరుగుతుంది.

విజయవాడలో ఉష్ణోగ్రత

విజయవాడ, మే 5

ఈ రోజు విజయవాడలో ఉష్ణోగ్రత 109 డిగ్రీల ఫారన్‌హీట్ వుంది.

త్వరపడండి! చేరండి!! చేర్పించండి!!!

స్ఫుత్నిక్
(రిష్యర్ వైశ్య)
చందా ధరలలో మార్పులు

	జూన్ 15వ తేదీ వరకు	జూన్ 15వ తేదీ తర్వాత
1 సంవత్సరం	రు 10-00	రు 30-00
2 "	రు 15-00	రు 45-00
3 "	రు 20-00	రు 60-00
విడిప్రతి	రు 2-00	రు 3-00

[illegible] జూన్ 15వ తేదీ వరకు మా కార్యాలయానికి అందుకున్నట్లు తమ చందాలు పంపిన వారికి పాత రేట్లు అమ్మబడుతాయి. ఆ తర్వాత అందినవాటికి మార్పు చేయబడిన రేటు ప్రకారం చెల్లింపబడుతుంది.

చందాదారులు, ఏజెంట్లు గమనించగోర్తాం.

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
ఏలూరు రోడ్ :: విజయవాడ-2.
విశాలాంధ్ర బుక్ హౌస్
సుల్తాన్‌బజార్ :: హైదరాబాద్.

విశాలాంధ్ర

గుత్తవ్యాపారులకు దాసోహం

భారత ప్రభుత్వం ఈ వారంలో దేశీయ ఆర్థిక విధానానికి సంబంధించిన మూడు ముఖ్య చర్యలు తీసుకుంది. అందులో ప్రతి ఒకటీ గుత్తవ్యాపార వర్గాలకు లాభించేదే. సామ్రాజ్యవాదులఒత్తిడికి లొంగి, స్వేచ్ఛావ్యాపారం పేరుతో కొలదిమంది గుత్తవ్యాపారులు మన జాతీయ సంపదను దోచుకునేందుకు దోహదంచేసే ప్రక్రియే ప్రతి ఒక్కటీ! విదేశాలనుండిమరింత ధాన్యంగా దిగుమతులను చేసుకునేందుకు రాబోవు ఆరు నెలలో పెట్టుబడిదారులకు లైసెన్సులను ప్రభుత్వం జారీచేస్తుంది. ప్రపంచ బ్యాంకు, కన్సార్టియం దేశాలు చేకూర్చే విదేశీమారకం నిధులనుండి దిగుమతులకయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించుతుందట.

ఇలా ధారాళంగా విదేశీ దిగుమతులకు అవకాశం పొందే జాబితాలో మొత్తం 59 పరిశ్రమలున్నాయి. మనదేశ పారిశ్రామికోత్పత్తిలో 75 శాతం వరకు ఇలా ప్రత్యేకించబడిన పరిశ్రమలే బాధ్యత వహించుతున్నాయి అనగా మన పారిశ్రామికోత్పత్తిలో నాలుగింట మూడుపాళ్ళు విదేశీ దిగుమతులపై ఆధారపడి వుంటుంది.

ఇందుకు ప్రభుత్వ ఆర్థిక నిపుణులు చెబుతున్న కారణం ఏమిటి?

రెండు సంవత్సరాలు వరుసగా వర్షాలు లేనందున వ్యవసాయం దెబ్బతినడమేగాక ఆర్థిక వ్యవస్థలోనే ప్రతిష్టంభన ఏర్పడిందట, దీనిని అధిగమించి, మరల ఆర్థిక కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు పై విధంగా చేయవలసి వచ్చిందట,

ఈ పేరుతో దిగుమతులను విపరీతంగా అనుమతించటం ద్వారా స్వయంసంపూర్ణతను సాధించుకునే తృషికి ప్రభుత్వం స్వస్తిచెప్పింది

ఉదాహరణకు మన దేశంలోని జౌళిమిల్లులన్నిటికీ అవసరమైన ప్రత్తిని పండించుకునేందుకు కొన్ని సంవత్సరాలుగా వ్యవసాయ రంగంలో కృషిజరుగుతోంది నీటి వసరులతో పండించే ప్రత్తి వంగడాలను రూపొందించడమే గాక, సన్న రకం నూలు ఉత్పత్తికి వినియోగించే ప్రత్తిని పండించడంలో కూడ మన రైతాంగం పురోగతిని సాధించింది మన దేశ అవసరాలకు తగినంత ప్రత్తిని పండించగలదశ కొలది సంవత్సరాలలోనే రాబోతున్నది.

ఐతే ఆహార ధాన్యాల కొరకు అమెరికన్ సామ్రాజ్యవాదుల చుట్టూ ప్రదక్షిణం చేయవలసిన గతి పట్టిన భారత ప్రభుత్వ స్వయం కృతాపరాధంవల్ల, పై పురోగతికి అపచారం జరిగింది. దిగుమతులకుగాను ప్రభుత్వం ఇప్పుడు అనుమతించిన ముడి సరుకుల్లో ప్రత్తి ఒకటి. అమెరికాలో మిగిలిపోయిన లక్షల కొలది బేళ్ళప్రత్తిని దిగుమతి చేసుకునేందుకు భారత ప్రభుత్వం యిప్పుడు అంగీకరించవలసి వచ్చింది. తిండిగింజల కొరత వుండగా సాధ్యమైనంత హెచ్చు భూమిలో ఆహార ధాన్యాలను పండించడానికి బదులు, ప్రత్తిపంటను విస్తరించడం వ్యాధి దండుగని అమెరికన్లు ఒత్తిడి తెచ్చారు. జౌళిమిల్లు యజమానులు వంత పాడారు. భారతప్రభుత్వం తల వొంచి, అమెరికన్ ప్రత్తిని దిగుమతి చేసుకుంటోంది. ఐతే ప్రజలను పథ్యపరచేందుకు ధారాళంగా దిగుమతులను అనుమతించడం ద్వారా ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం పోస్తున్నట్లుగా చెప్పుకుంటోంది.

కొత్తపరిశ్రమలకు అనుమతించడంలో ప్రభుత్వం ఇంతవరకు అనుసరించుతున్న లైసెన్సింగ్ విధానాన్ని రద్దుచేయాలని కూడ శ్రీ సి. హెచ్. భాభా అధ్యక్షతన ప్రభుత్వం నియమించిన కమిటీ సిఫార్సు చేసింది. ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించాలనీ, గుత్తవ్యాపారధోరణులను అరికట్టాలనే లక్ష్యాలకు ప్రస్తుత లైసెన్సింగ్ పద్ధతి తోడ్పడదట

ఈ నివేదిక ఈ వారంలోనే ప్రభుత్వాని కందింది. ప్రభుత్వ అంతిమ నిర్ణయం యింకా బయట పడకపోయినా లైసెన్సింగ్ పద్ధతికి భరతవాక్యం చెబుతారనే భావించవచ్చు.

ఆర్థిక వ్యత్యాసాలను తగ్గించడం, గుత్తధోరణులను అరికట్టడం తమ లక్ష్యంగా కాంగ్రెసు నాయకత్వం అనేక సంవత్సరాలుగా చెబుతోంది లక్ష్యశుద్ధితో కాంగ్రెసు ప్రభుత్వం వ్యవహరించితే సంపద కేంద్రీకరణను అరికట్టేందుకు ఆస్కారముంది. బిర్లా, తాతాల వంటి కోటీశ్వరులైన గుత్తపెట్టుబడిదారులకు తలవొంచి కాంగ్రెస్ నాయకత్వం కొత్త పరిశ్రమలకు యిచ్చే లైసెన్సులలో హెచ్చుభాగం వారికే ధారాదత్తం చేసింది. పైగా లైసెన్సింగ్ పద్ధతివల్ల ప్రజల కిచ్చిన వాగ్దానం నెరవేరదని ఇపుడు నీతులు చెబుతోంది,

నిజానికి కాంగ్రెసుమంత్రుల బుద్ధి జాడ్యం, అవినీతివల్లనే కొత్తలైసెన్సులను గుత్త వ్యాపారులు కాజేశారు జాతీయసంపదను దోచుకునిమరింతగడించగలిగారు. వాస్తవమిలాపుండగా లైసెన్సింగ్ పద్ధతి రద్దుచేస్తే వచ్చే ఫలితం ఏమిటి? పెటుబడిదారీ సమాజంలోని "మత్స్యన్యాయం" వాటుమాటు లేకుండా మరింత జోరుగా సాగేందుకు ప్రభుత్వం స్వేచ్ఛయివ్వటమే అవుతుంది సామ్రాజ్యవాద ఆర్థికనిపుణుల సలహాలను పాటించి, వారి మెప్పును పొందడానికి ప్రభుత్వం తయారౌతున్నది.

ఇదివరకు సిమెంటు వగైరా కంట్రోళ్ళను ఎత్తివేసినట్లుగానే, ఈ క్కు పై కంట్రోళ్ళను తొలగించుతూ ప్రభుత్వ ప్రకటన ఈ వారంలో వెలువడింది ఇకముందు అన్నిరకాల ఉక్కు అమ్మకం, సంపకం "స్వేచ్ఛ"గా జరుగుతుంది. ధరల కంట్రోలు లైసెన్సు పర్మిట్ పెడదలు వుండవు.

కొన్ని ప్రత్యేక రకాలను మినహాయిస్తే ఉక్కు నిల్వలు మార్కెటులో డిమాండును మించి వున్నాయనీ, అందుచేత ధరలు పెరిగే ప్రమాదం లేదనీ, అందుచేత ప్రభుత్వం కంట్రోళ్ళను రద్దుచేస్తున్నామనీ ప్రభుత్వం చెబుతోంది.

సిమెంటు ధరల కంట్రోలు ఎత్తివేసినపుడు కూడ ప్రభుత్వం ఇదేరకపు వాదనలు చేసింది. కంట్రోలు ఎత్తివేయగానే బ్లాక్ మార్కెటు అంతమైనా కంట్రోల్ వున్నప్పటికంటే హెచ్చుగానే మార్కెటు ధర వుంది. అలాగే మార్కెటులో హెచ్చుగా ఉక్కు నిల్వ లున్నంతవరకు ధర పెరుగక పోవచ్చు కాని డిమాండ్ వున్న రకాలకు ధరలు పెరుగుతాయి అంతేగాక గుత్తవ్యాపారుల స్పెక్యులేషన్ జూదానికి ఆస్కారమేర్పడే ప్రమాద ముంది.

చక్కెర నిల్వలు హెచ్చుగా వున్నాయని, మిల్లుయజమానులు, ప్రభుత్వం కూడ గత సంవత్సరం ఎన్నో కబుర్లు చెప్పారు విదేశాలకు ఎగుమతి ఒప్పందాలు చేసుకున్నారు కాని ఈ సంవత్సరం చక్కెర వుత్పత్తి ఘోరంగా పడిపోయిందనీ, మిల్లులకు అవసరమైన చెరకు సప్లయి అవుతోందనీ గగ్గోలు పెడుతున్నారు. అందుచేత ప్రభుత్వం చెబుతున్న వాదనలను విశ్వసించలేము

అమెరికన్ సామ్రాజ్యవాదుల ఒత్తిడితోపాటు దేశీయ గుత్త వ్యాపారులు లాబీచేతనే ప్రభుత్వం పై మూడు చర్యలను తలపెట్టిందనడంలో సందేహం లేదు పార్లమెంటులో చేసిన వాగ్దానాలకు విరుద్ధంగా రూపాయి విలువను తగ్గించినవిధంగానే, ఇప్పుడూ దేశారిష్టకరమైన తిరోగమనపంథాలోనే కేంద్ర ప్రభుత్వం దిగజారుతోంది.

కాబట్టి ప్రజాస్వామ్య వాదులంతా పై చర్యలను ఖండించాలి, ప్రస్తుత ప్రభుత్వాన్ని తొలగించి ప్రజాశ్రేయస్సును కాపాడగల ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకూ కృషి చేయవలసి వుంటుంది.

జాతీయ సమితి నిర్ణయాలు - 2

జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వస్థాపన దిశగా దేశ రాజకీయాల పురోగతి

1964 డిసెంబరులో జరిగిన బొంబాయిపార్టీ కాంగ్రెసు, జాతీయ ప్రజాతంత్ర ప్రభుత్వ స్థాపనకు పిలుపిచ్చింది. ఆటి ప్రభుత్వ స్థాపనకు తొలి చర్యగా జాతీయ ప్రజాతంత్ర సంఘటన ఏర్పడాలని, విస్తృత ప్రజా పోరాటాల ద్వారానే అట్టి సంఘటన సాధ్యపడని కూడా తెలియచేసింది.

ఆ పిలుపు, ఇప్పటం ద్వారా బూర్జువా వర్గంపై కమ్యూనిస్టుపార్టీ క్రమంగా తన పట్టు కోల్పోతున్నదని, పిడివాదులు తమ మూఢాలు దోరణిలో విమర్శించారంభించారు. జనతంత్ర ప్రజా స్వామ్య స్థాపన తమ లక్ష్యంగా వారు కలకత్తా కాంగ్రెసులో తీర్మానించారుకూడా.

జాతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించేది కాంగ్రెసుపార్టీ ఒక్కటేనని, కనుక వీనాటికైనా ఆ పార్టీలోని అతివాదులను, మధ్యేమార్గవాదులను ప్రజాతంత్ర సంఘటనలోకి తీసుకురావటమే పార్టీ ప్రధాన లక్ష్యంగా ఉండాలనే పిడివాదన మరోకవైపున ఉండనేఉంది.

ఈ రెండు పిడివాదాలు శుద్ధపొరపాటని గత మూడేండ్ల చరిత్ర స్పష్టంగా నిరూపించింది.

కాంగ్రెసుపార్టీ నాయకత్వం అనాటి కానాడుమితవాదసంధానకు మొగ్గుకూడా వచ్చింది. అమెరికన్ సామ్రాజ్యవాదానికి లొంగుబాటు ప్రదర్శించింది. ప్రదర్శిస్తున్నది.

పశ్చిమ బెంగాల్‌లోని గుత్త వర్గాలకు అత్యంత నమ్మిన హితుడుగా ఉంటూ కాంగ్రెసు పార్టీని ఆ వర్గాల తమ సన్నలలోనడిపిస్తున్న అతుల్య ఘోష్, పెత్తందారీ దోరణితో, అజయ్ ముఖర్జీని కాంగ్రెసునుండివెళ్ళగొట్టాడు. కాంగ్రెసు పార్టీ నిజమైనసిద్ధాంతాలకు జానే వారనుడనని తన పౌరుషగాంభీర్యప్రకటనని అజయ్ ముఖర్జీ 1965లో జరిగిన జయపూర్ కాంగ్రెసు మహాసభకు స్వయంగా వెళ్ళి మొర పెట్టుకున్నాడు. కాని మధ్యేమార్గవాదిగా పేరుపడిన కామరాజ్ చేరుదమిటి: అజయ్ ముఖర్జీ విజ్ఞప్తిని త్రోసివుచ్చాడు. అతుల్య ఘోష్‌ను అందల మెక్కించాడు.

ఈ అన్యాయాన్ని కాదన్న కాంగ్రెసు వాదిలేడు. కాంగ్రెసుపార్టీ ధృతరాష్ట్రరాజు కొలువుకూటంగా మారింది.

ధృతరాష్ట్రనీతి

వామపక్ష అతివాద భావాలపట్ల సానుభూతి ఉన్నట్లు కనబడ్డ వారు మొదలి కన్నీళ్ళు ఒకవైపున, ఆదరణలో నిజాయితీగల కాంగ్రెస్ వాదులను వెళ్ళగొట్టి వచ్చి అభివృద్ధి నిరోధకులకు పట్టంగట్టే దోరణి మరొకవైపున కాంగ్రెసు నాయకత్వంలో స్పష్టంగా వ్యక్తమైంది.

దాంతో అజయ్ ముఖర్జీ కాంగ్రెసునుండి నిష్క్రమించి బంగ్లా కాంగ్రెసు స్థాపించాడు, ఆ ఎమ్మెల్యే 1966 ఎన్నికలు నమీపించే సమయానికి కృష్ణమేనన్ కాంగ్రెసునుండి వైదొలగాడు అవిముక్తశ్రీమతిఆరుణఆసఫాలీకాంగ్రెస్ నుండి నిష్క్రమించింది. శ్రీ కె.డి.మాళవీయా, సుభద్రాజోషీలాంటి కొద్దిమంది ప్రజాతంత్రవాదులు మాత్రం ఇంకా కాంగ్రెసును పట్టుకుని వేలాడుతున్నారు.

కాంగ్రెసు పార్టీలో వామపక్ష, అతివాద భావాలగల వారికి స్థానంలేదు. కాంగ్రెసునుండి నిష్క్రమించి' కాంగ్రెసేతర ప్రజాతంత్ర ప్రతిపక్షాలతో హృదయపూర్వకంగా చేతులు కలుపుటద్వారానే ప్రజాతంత్ర ఉద్యమ పురోగతికి వారు తోడ్పడగలరు.

సకాలంలో ఇట్టి నిర్ణయాన్ని తీసుకుని దృఢంగా నిలబడిన అజయ్ ముఖర్జీనర్య పశ్చిమబెంగాల్‌లో ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థాపనకు తోడ్పడ్డది. కాంగ్రెసు వతనమైంది. నేడు పశ్చిమబెంగాల్ అంతటా మహోత్సాహ వాతావరణం వెల్లివిరిస్తున్నది. ప్రజాతంత్ర ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని తమ కంటి పాపలాగా కాపాడుకోవాలనే దీక్షతో పశ్చిమబెంగాల్ ప్రజానీకం ముందు సాగుతున్నది.

ఇట్టి నిర్ణయానికి సకాలంలో రాలేక అవకుశణందాకా తటపటాయించి తీరా నీటు విషయంలో తగాదా తో కాంగ్రెసునుండి నిష్క్రమించిన కృష్ణమేనన్ బలీయమైన మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల చేతిలో ఓటమిపొందాడు,

కాంగ్రెసు సంస్థను ఇంకా నిలబెట్టాలని చేసే వృథా ప్రయత్నాలన్నీ ఆదరణలో ప్రజాతంత్ర ఉద్యమానికి పెన్ను పోటు పొడిచేందుకే ఉపయోగపడతాయి.

సిద్ధాంతరీత్యా ప్రజాతంత్రభావాలు కలిగి ఉండటం ద్రవిడమున్నేత్రకజగం ప్రత్యేకత

ఈపార్టీనట్ల నక్రమమైన వైఖరిని అవలంబించి, ఎన్నికల ఒప్పందాలు చేసుకోవలసిందిగా హైదరాబాద్‌లో 1966 జూన్‌లో సమావేశమైన కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి సూచించింది. కాని దురదృష్టవశాత్తు ఆ ఎత్తుగడలను నక్రమంగా అమలు పరచడంలో తమిళనాడ్ పార్టీశాఖ విఫలమైంది. అందువలన ఏర్పడిన దుష్ఫలితాలు స్పష్టంగా కనిపిస్తూనే ఉన్నాయి.

కలకత్తాలో సమావేశమైన జాతీయ సమితి, తమిళనాడ్ మంత్రివర్గాన్ని ప్రజాతంత్ర మంత్రివర్గంగా పేర్కొన్నది. ద్రవిడ మున్నేత్రకజగం ప్రజాతంత్ర ప్రతిపక్ష పార్టీగా అంతకుముందే కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యవర్గం పేర్కొన్నది.

పంజాబ్‌లో పంజాబ్‌సింగ్ ఆధ్యక్షతన ఏర్పడిన అకాలీదళ్ గుత్త వ్యతిరేక నినాదం కలిగివున్నదని ఆ పార్టీ పట్ల సానుభూతి భావంతో ఎన్నికల ఒప్పందాలకు ప్రయత్నించాలని బొంబాయి పార్టీ కాంగ్రెసులోనే సూచించటం జరిగింది. తదనుగుణంగా వ్యవహరిస్తూ పంజాబ్ రాష్ట్రశాఖ,రాష్ట్రంలో ప్రజాతంత్ర ఐక్యసంఘటనను ఏర్పరచటంలో జయప్రదమైంది. పంజాబ్‌లో ప్రత్యామ్నాయ మంత్రివర్గం నేడు ఏర్పడ్డది.

సంత్ అకాలీదళ్

ఈ ప్రత్యామ్నాయ మంత్రి వర్గంలో ప్రజాతంత్ర శక్తులబోటాటు ఇతరులు ఉన్నారు. కాంగ్రెస్ వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ ఫలితంగాఏర్పడిన ఈ ప్రత్యామ్నాయ మంత్రివర్గం ఇప్పటికే కొన్ని నిర్దిష్టమైన ప్రజాతంత్ర చర్యలను చేపట్టింది.

తమ మంత్రి వర్గాన్ని పడగొట్టడానికి రాష్ట్ర కాంగ్రెసు నాయకులు పదేపదే యత్నిస్తున్నారు. పాటియాలా మహారాజా, ఎలాగైనా తాను ప్రధానమంత్రి కావాలనే స్వార్థబుద్ధితో, అటు కాంగ్రెసు పార్టీకి, ఇటు ప్రభుత్వానికి మధ్యగా బేరసారాలు, బెదిరింపుచేసే దోరణిని ప్రదర్శించుసాగాడు. ఆయన పలుకుబడిలో ఉన్న ఇద్దరు ఇండిపెండెంటుసభ్యుల సాయంతో, పంజాబ్‌లోనికాంగ్రెసేతరమంత్రివర్గాన్ని పడగొట్టేందుకుకూడా యత్నించాడు.

కాని ఈ యత్నాలన్నీ వమ్మైనాయి.

ఐక్య సంఘటన పక్షంలో ఉంటూనే, స్వార్థప్రలోభాలతో పాటియాలా రాజు కుట్రకు పాచికలుగా ప్రవర్తించిన ఇద్దరు ఇండిపెండెంటుసభ్యులపైన, ఆయానియోజకవర్గాలకు చెందిన ప్రజానీకం తీవ్రనిరసనలు చేశారు.బలీయమైన వత్తిడి తెచ్చారు. తాము పొరపాటుచేశామనిఇకముందెన్నడూఆలాంటి పని చేయబోమని, ఆ సభ్యులిద్దరిచేత ప్రజానీకం ఒప్పంద గలిగింది.

ఈ కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ ఫలితంగానే కాంగ్రెసుపార్టీకి చెందిన ముగ్గురు శాసన సభ్యులు, కాంగ్రెసుకు రాజీనామా ఇచ్చి ఐక్యసంఘటనలో చేరారు. దాంతో పంజాబ్ శాసన సభలోని 104 మంది సభ్యులలోను, ఇప్పుడు ఐక్యసంఘటన బలం 51 కి పెరిగింది.

ఈ ఘటనలు ఏమి తెలియజేస్తున్నాయి?

కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ, ప్రత్యామ్నాయ ప్రభుత్వాల సుస్థిరతకు ప్రాతిపదిక, సుస్థిరతకేకాదు, ఈ ప్రభుత్వాలు, ప్రజాతంత్ర చర్యలను చేపట్టే టట్లు వత్తిడి చేసి, ఆ చర్యలకు అండగానిలచి, అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలను భగ్నం చేసేందుకుకూడా ఈ ప్రజావెల్లువ గ్యారంటీ.

ఇదే వెల్లువ ఫలితంగా పంజాబ్ మంత్రి వర్గంలో జనసంఘంకూడా చేరక తప్పలేదు. జనసంఘం, అకాలీదళ్‌లు రెండూ మంత్రి వర్గంలోచేరటంతో పంజాబ్‌లో సుస్థిరమత సామరస్య వాతావరణం ఏర్పడ్డది. రాష్ట్ర సంక్షేమానికి, భవిష్యత్తుకు ఐక్యసంఘటన మంత్రివర్గం దృఢదీక్షతో పనిచేగల స్థితి ఏర్పడ్డది,

పంజాబ్‌లో మాతమేగాక, బీహార్, ఉ. ప్రదేశ్‌లలోనూ జనసంఘం కాంగ్రెసేతర మంత్రి వర్గాలలో భాగస్వామిగా ఉంది.

జనసంఘ్

జనసంఘం కేవలం మతతత్వపార్టీ మాత్రమేననే పాత అవగాహన ఉన్నప్పటికీ, ఆదరణలో వస్తున్న మార్పులను, నూతన అవకాశాలను గుర్తించి బీహార్, ఉత్తర ప్రదేశ్‌లలో కమ్యూనిస్టుపార్టీ శాఖలో, పొరపాటతో కూడిన వైఖరిని ప్రదర్శించాయి. ఇందుకు కేంద్ర నాయకత్వం తోడ్పడ్డది ఈ పొరపాటు ఫలితంగానే బీహార్ ఉ. ప్రదేశ్‌లలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాలేర్పడి పని చేయగలుగుతున్నాయి. అట్టి పొరపాటును ప్రదర్శించిన పార్టీ నాయకత్వం తర్వాతను కలకత్తా జాతీయసమితి ఆమోదించి హర్షించి, దృఢపరచింది.

జనసంఘ్, సంత్ అకాలీదళ్, డి.యం.కె. వంటి పార్టీల స్వభావం ఏమిటి?

ఈ సమస్యను సాకల్యంగా చర్చించవలసిన అవసరం నేడు ఏర్పడుతున్నది. రాబోవు కొన్ని నెలలలో ఈ సమస్యపై మరింత స్పష్టమైన అవగాహన ఏర్పడితీరుతుంది. 1968 ఫిబ్రవరి మొదటి వారంలో బీహార్‌లో జరుగనున్న కమ్యూనిస్టుపార్టీ 9 వ మహాసభ సమయానికి ఈ సమస్యపై పార్టీ స్పష్టమైన అవగాహనకు రాగలుగుతుంది.

కాని ఇప్పటికే కొన్ని విషయాలు స్పష్టమౌతున్నాయి.

జనసంఘ్, సంత్ అకాలీదళ్‌లు మత వ్యక్తిత్వాన్ని కలిగి ఉన్నాయి. డి. యం. కె. ప్రాంతీయ స్వభావాన్ని కలిగి ఉంది. కాని ఈ విషయం. కాని ఈ నాడు, రెండో ప్రపంచ యుద్ధానంతరం, ప్రపంచంలో సోషలిస్టు రాజ్యాలు, శక్తులు ఆనాటి కానాడు నిర్ణాయక శక్తిగా రూపొందుతున్న దశలో, సోషల్ డెమొక్రటిక్ పార్టీలవలె ఆ వెనుకటి వైఖరి పనికానదినేదే స్పష్టం. ఈ వాస్తవాన్ని సోవియట్ పార్టీ ఇరవయ్యోమహాసభ సూత్రీకరించింది.

భారతదేశంలోని సోషల్ డెమొక్రటిక్ పార్టీలు

జనసంఘ్ అకాలీదళ్, డి. యం. కె. అను ఒక మోతాదులో జనసంఘాన్ని యూరప్‌లోని సోషల్ డిమ్మొక్రటిక్ పార్టీలతో సమానమైన వానిగా పేర్కొన వచ్చు నేమో! లేక ప్రాంతీయ బూర్జువా వర్గాలకు ప్రాతినిధ్యం వహించేవిగా చెప్పవచ్చునా? పరిశీలించి అధ్యయనం చేయాలిసిన సమస్య ఇది.

భారతదేశ పరిస్థితులకు మార్క్సిస్టు మూల సూత్రాలను ఎప్పటికప్పుడు అన్వయించుకోవలసి ఉంది.

ఇలా అన్వయించేసే సందర్భంలో పిడివాదాన్ని కొన్ని సందర్భాలలో గట్టిగా ఎదుర్కోవలసి ఉంటుంది.

1962 లో భారత పరిపాలకులపై చైనా దాడిచేసినప్పుడు. ఇలాంటి సమస్యే కమ్యూనిస్టుపార్టిని ఎదుర్కొంది. ఆ సమస్యను జయప్రదంగాను, ధైర్యంగాను కమ్యూనిస్టు పార్టీ ఎదుర్కొనుకోగలిగింది. చైనా దురాక్రమణకు వాదం, సోషలిస్టు దేశాలు అనుసరించవలసిన మూలసూత్రాలకే విరుద్ధమని, అతి స్పష్టంగా, నిశితంగా పేర్కొన్నది.

ఆ నాడు, చైనా నాయకత్వ విజ్ఞ స్వభావాన్ని స్పష్టంగా చూడలేనివారు సైతం, ఈ మూడేండ్లఅనుభవంవలితంగా, ఆవాస్తవాన్ని గ్రహించగలుగుతున్నారు. అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమానికి, సోషలిస్టు దేశాల ఐక్యతకు, సామ్రాజ్య వ్యతిరేక పోరాటానికి చైనా నాయకత్వం కలిగించిన, కలిగిస్తున్న ఆటంకాలు,ఆక్షేపణలు ఈనాడు అధికారికంగా స్పష్టమౌతున్నాయి. 'సాంస్కృతిక విప్లవం' పేరుతో చైనాలో సాగుతున్న, మావో నియంతృత్వ దోరణి పోకడలు ప్రతి ఒక్కరికీ నిత్యమూ తెలుస్తూనేఉన్నాయి.

ఆదేవిధంగా పిడివాదాన్ని వినష్టంచి, డి. యం. కె. నంత్ అకాలీదళ్, జనసంఘం లాంటి పార్టీలవల్లకూడా నూతనదృక్పథాన్ని, అవగాహనను ఏర్పరచుకో వలసిఉంటుంది.

ఈ లోగా పై పార్టీ లన్నిటితోనూ ఆవరణలో సహృద్భావ వైఖరిని ప్రదర్శించాలనీ, ఆ పార్టీల తప్పులు సద్దాంతాలను, ఎప్పటికప్పుడు నిశితంగా విమర్శిస్తూనే కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ ఫలితంగా, ఆ పార్టీలు అనువర పర్గాలతోనూ బహుశా ఒక మోతాదులో నాయకత్వంలో సైతం, వచ్చే మార్పులను గమనిస్తూ, ప్రవర్తించాలని కలకత్తా జాతీయ సమితి తన రాజకీయ తీర్మానంలో స్పష్టం చేసింది.

ఈ చర్చ సారాంశం ఏమి?

ప్రజాతంత్రవాదులు ఇక కాంగ్రెసులో లేరనకాదు. కానిఅత్యధికసంఖ్యలోఈశక్తులు కాంగ్రెసేతర ప్రజాతంత్ర పార్టీలలోఉన్నారు. కాంగ్రెసులో మిగిలిపోయిన ప్రజాతంత్రవాదులు సైతం కాంగ్రెసునుండి నిష్క్రమించటం ద్వారానే ప్రజాతంత్రఉద్యమానికి తోడ్పడిన వారౌతారు.

కాంగ్రెసేతర ప్రజాతంత్రమంత్రివర్గాలకు కేంద్రానికి మధ్య సంబంధాలు, రానున్న దశలో అతి కీలకస్థానం వహించనున్నాయి. కాంగ్రెసేతర మంత్రివర్గాలను అప్రతిష్ఠపాలైయటానికి, వీలైతే పతనగొట్టటానికిఆయా రాష్ట్రాలలోని, అభివృద్ధి నిరోధకశక్తులు, గుత్తవర్గాలు ప్రయత్నిస్తున్నాయి. విచ్ఛిన్నకర దోరణులను రెచ్చగొడుతున్నాయి.

విచ్ఛిన్నకర శక్తులు

బొంబాయి కాంగ్రెసు నాయకుల ఆధ్యక్షాన ఏర్పడిన శివసేన, కలకత్తాలో బిర్లాల కాంగ్రెసు నాయకత్వం కలిసి రెచ్చగొట్టిన హిందూ సిక్కు ఘర్షణలు, కలకత్తానుండి, దక్షిణాది ప్రజలందరూ మూడు నెలలలోగా తరలిపోవాలంటూ, మాడు పేర్లతో, అభివృద్ధి నిరోధకవర్గాలు నంచిపెడుతున్న కరపత్రాలు మొదలైనవన్నీ ఈ ప్రమాదకర ధోరణులకు చిహ్నాలు.

బూర్జువావర్గానికి అస్థిరత్వం ఏర్పడ్డది. పెట్టుబడిదారీ అభివృద్ధి దశ ముగింపుకు వచ్చింది. ఈ అస్థిరత్వాన్ని తొలగించి తిరిగి బూర్జువా నాయకత్వాన్ని సుస్థిరంగా ప్రతిష్టచేసేందుకుగాను, రాజాజీ,జయప్రకాశ్ నారాయణ్ వంటి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు జాతీయ మిశ్రమ మంత్రివర్గం అనే నినాదాన్ని లేవనెత్తుతున్నారు. అందుకు కృషి కూడా చేస్తున్నారు.

ఇందుకు ప్రత్యామ్నాయంగా, కాంగ్రెసేతర ప్రజాతంత్ర మిశ్రమ మంత్రివర్గ స్థాపన నినాదాన్ని కమ్యూనిస్టు పార్టీ రూపొందించింది.

కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర ప్రజా వెల్లువను సక్రమ మార్గంలో ముందుకు నడిపించేందుకు ప్రస్తుత పరిస్థితులలో ఇదొక్కటే సరైన నినాదం.

ఈ నినాదయొక్క ప్రాధాన్యం ఏమిటి? అందులోని అంతర్గత మేమిటి?

(రేపటి సంచికలో)

శ్రీ ఏటుకూరు బలరామమూర్తి

జాతీయ ప్రజాతంత్ర సంఘటనద్వారా, జాతీయ ప్రజాస్వామ్య ప్రభుత్వ స్థాపన దిశగా భారత ప్రజాతంత్ర విప్లవం పురోగమిస్తుందని బొంబాయి పార్టీ కాంగ్రెసు చేసిన సూత్రీకరణ నూటికి నూరుపాళ్ళు సరైనదని చరిత్ర నిరూపించింది. ఉన్నతమైన దూరదృష్టితోకూడిన ఈ రాజకీయ అవగాహన ఫలితంగానే, దేశ రాజకీయ పరిణామాలకుముందు చూపుతో కమ్యూనిస్టుపార్టీ నేడు మార్గం నిర్దేశించగలుగుతున్నది.

కాంగ్రెసుపార్టీ ఒక్కటే జాతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించే సంస్థ అనే సూత్రీకరణకు కాలదోషం పట్టింది ప్రాంతీయ జాతీయ బూర్జువావర్గాలకు, పెట్టి బూర్జువా వర్గాలకు ప్రాతినిధ్యం వహించే పెక్కుపార్టీలు ఆవిర్భవిస్తున్నాయి ఈ పార్టీ లన్నటికీ జాతీయ ప్రజాతంత్ర విప్లవంలో పాత్ర ఉంది.

కాంగ్రెసుపార్టీ ఒక్కటే జాతీయ బూర్జువా వర్గానికి ప్రాతినిధ్యం వహించే సంస్థ అనే సూత్రీకరణకు కాలదోషం పట్టింది ప్రాంతీయ జాతీయ బూర్జువావర్గాలకు, పెట్టి బూర్జువా వర్గాలకు ప్రాతినిధ్యం వహించే పెక్కుపార్టీలు ఆవిర్భవిస్తున్నాయి ఈ పార్టీ లన్నటికీ జాతీయ ప్రజాతంత్ర విప్లవంలో పాత్ర ఉంది.

ఈ పార్టీలన్నిటితోనూ ఆవరణలో సహృద్భావ వైఖరిని ప్రదర్శించాలనీ, ఆ పార్టీల తప్పులు సద్దాంతాలను, ఎప్పటికప్పుడు నిశితంగా విమర్శిస్తూనే కాంగ్రెసు వ్యతిరేక ప్రజాతంత్ర వెల్లువ ఫలితంగా, ఆ పార్టీల అనువర పర్గాలతోనూ బహుశా ఒక మోతాదులో నాయకత్వంలో సైతం, వచ్చే మార్పులను గమనిస్తూ, ప్రవర్తించాలని కలకత్తా జాతీయ సమితి తన రాజకీయ తీర్మానంలో స్పష్టం చేసింది.

ఈ చర్చ సారాంశం ఏమి?

ప్రజాతంత్రవాదులు ఇక కాంగ్రెసులో లేరనకాదు. కానిఅత్యధికసంఖ్యలోఈశక్తులు కాంగ్రెసేతర ప్రజాతంత్ర పార్టీలలోఉన్నారు. కాంగ్రెసులో మిగిలిపోయిన ప్రజాతంత్రవాదులు సైతం కాంగ్రెసునుండి నిష్క్రమించటం ద్వారానే ప్రజాతంత్రఉద్యమానికి తోడ్పడిన వారౌతారు.

కాంగ్రెసేతర ప్రజాతంత్రమంత్రివర్గాలకు కేంద్రానికి మధ్య సంబంధాలు, రానున్న దశలో అతి కీలకస్థానం వహించనున్నాయి. కాంగ్రెసేతర మంత్రివర్గాలను అప్రతిష్ఠపాలైయటానికి, వీలైతే పతనగొట్టటానికిఆయా రాష్ట్రాలలోని, అభివృద్ధి నిరోధకశక్తులు, గుత్తవర్గాలు ప్రయత్నిస్తున్నాయి. విచ్ఛిన్నకర దోరణులను రెచ్చగొడుతున్నాయి.

విచ్ఛిన్నకర శక్తులు

బొంబాయి కాంగ్రెసు నాయకుల ఆధ్యక్షాన ఏర్పడిన శివసేన, కలకత్తాలో బిర్లాల కాంగ్రెసు నాయకత్వం కలిసి రెచ్చగొట్టిన హిందూ సిక్కు ఘర్షణలు, కలకత్తానుండి, దక్షిణాది ప్రజలందరూ మూడు నెలలలోగా తరలిపోవాలంటూ, మాడు పేర్లతో, అభివృద్ధి నిరోధకవర్గాలు నంచిపెడుతున్న కరపత్రాలు మొదలైనవన్నీ ఈ ప్రమాదకర ధోరణులకు చిహ్నాలు.

బూర్జువావర్గానికి అస్థిరత్వం ఏర్పడ్డది. పెట్టుబడిదారీ అభివృద్ధి దశ ముగింపుకు వచ్చింది. ఈ అస్థిరత్వాన్ని తొలగించి తిరిగి బూర్జువా నాయకత్వాన్ని సుస్థిరంగా ప్రతిష్టచేసేందుకుగాను, రాజాజీ,జయప్రకాశ్ నారాయణ్ వంటి మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు జాతీయ మిశ్రమ మంత్రివర్గం అనే నినాదాన్ని లేవనెత్తుతున్నారు. అందుకు కృషి కూడా చేస్తున్నారు.

ఇందుకు ప్రత్యామ

రాజమండ్రి, నాగార్జునసాగర్, ప్రొద్దుటూరు, చీరాల, బందరుల్లో వేలాది మంది కార్మికుల మేడే ప్రదర్శనలు

వ్యావసాయికంగా, పారిశ్రామికంగా ఆంధ్రదేశం అభివృద్ధిని పట్టించుకోని ప్రభుత్వ అసమర్థతపై శ్రీ ప్రభాకరచౌదరి విమర్శ

సుసంఘటితమైన పోరాటాలే హక్కుల సంరక్షణకు మూలమని కార్మికనాయకుల ఉద్బోధలు

విజయవాడ, మే 5

మేడే సందర్భంగా రాజమండ్రిలో 5000 మంది కార్మికులు బ్రహ్మాండమైన ప్రదర్శనను జరిపారు, నాగార్జునసాగర్, ప్రొద్దుటూరు, బందరు, చీరాల మొదలగు ప్రాంతాలలోకూడా కార్మిక వర్గం సమధికోత్సాహ వాతావరణంలో మేడే ఉత్సవాలను జరుపుకొనింది తన హక్కుల సంరక్షణకు సుసంఘటితమైన పోరాటమే మూలబలమని అది గుర్తించి అందుకై దీక్షబద్ధమైంది

రాజమండ్రి పట్టణ ట్రేడు యూనియన్ కౌన్సిల్ - కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యాన 1 వ తేదీ ఉదయం సుమారు 5000 మంది కార్మికులు పట్టణంలో బ్రహ్మాండమైన మే దినోత్సవ ప్రదర్శన చేశారు.

పట్టణంలో ఉదయం 10 గంటలకు 16 వ వార్డు లెనిన్ వీధిలోను, ఆల్కట్ తోటలోను కాసన సభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకర చౌదరి, జిల్లా లేబర్ యూనియన్ పద్దా యూనియన్ అధ్యక్షులు శ్రీ పున్నాని అప్పన, అన్న పూర్ణమ్మపేట సెంటర్‌లో శ్రీ వాకా తాతారావు, శ్యామలాబాయి రిక్షా స్టాండు వద్ద శ్రీ అంబళ్ళ సూర్యారావు, బొబ్బర్లంక రిక్షా స్టాండువద్ద శ్రీ పప్పుచేటుపు, కోటగుమ్మం సెంటరుల్లో శ్రీ పినినింటి సత్యనారాయణ గార్లు జండా ప్రతిష్ఠాపనలు చేశారు.

అంతేకాక బండ్ల సంఘం ఆఫీసు, 16 వ వార్డు లొంతాడవారివీధివద్ద రిక్షా కార్మికులు, కోటి బస్‌స్టాండువద్ద రిక్షా కార్మికులు అశోకనగిలో మునిసిపల్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంవద్ద, కోటకొండ బస్‌స్టాండు, మంగళవారపుపేట నెహ్రూ జంక్షన్, తుమ్మలావ, కొత్తపేట వగైరా ప్రాంతాలలోను ఉదయం జండాప్రతిష్ఠాపనలు చేశారు. కొన్నిచోట్ల సిల్లలకు మిఠాయిలు పంచారు. సాంప్రదాయసిద్ధంగా ఉదయం 7½ గంటలకి జిల్లా లేబర్‌యూనియన్ అధ్యర్యాన యూనియన్ కార్యాలయంనుండి ఊరేగింపు బయలుదేరింది. పై ఊరేగింపులో అల్యామినియం, బంప్లు, మునిసిపల్ వర్కర్సు, రిక్షా, కృష్ణానీబల్, పిట్టలు, సిగర్, ప్రెస్, కార్మికుల యూనియన్లు, ఆంధ్ర పీపరుమిల్లు వర్కర్స్ గుమస్తాల సంఘం, తదితర సంఘాలవారు అధికధరలు తగ్గాలని, వియత్నాంలో అమెరికా దురాక్రమణ నసిలాలని, మేడే వర్ధిల్లాలని ప్రచండ కార్మికులారా ఏకముకండు అని నినాదాలు చేస్తూ శ్యామలాంబగుడిరోడ్డు ఇన్సిస్పేట, ఆల్కట్‌తోట, తిరిగి మెయిన్ రోడ్డుమీదుగా కోటగుమ్మం వరకూ పూరేగింపు జరిపారు. కాసనసభ్యులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి, పట్టణ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ ఎ. వి. రమణయ్యలు నాయకత్వం వహించారు.

ఊరేగింపు తిరిగి వస్తూండగా కోటి బస్‌స్టాండువద్ద రిక్షా కార్మికులు కోయ వేషాలతో విచిత్ర వేషాలతో నృత్యాలుచేస్తూ ఊరేగింపుకి స్వాగతం చెప్పగా శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి ఎర్రని రిబ్బన్‌ని కత్తిరించిన అనంతరం వారు కూడా పూరేగింపుగా విచిత్ర వేషధారణలతో పూరేగారు.

మూడో కొట్ల జట్టు కార్మికుడి తుపూరుకు నాల్గు సంవత్సరముల వయస్సు బాలుడు ఎర్రని స్కార్ఫ్. ఎర్రజండా పరిచి పూరేగింపు ప్రారంభం నుండి ఆలకట్ తోటదాకా 2 మైళ్లు దూరం నడవడం ఎంతో ముచ్చటగా కనిపించింది.

బహిరంగసభ

మే దినోత్సవ సందర్భంలో రాజమండ్రి కోటగుమ్మం కమ్యూనిస్టు కాబ. కోటగుమ్మం స్టాండ్ రిక్షా డ్రైవర్స్ యూనియన్ సంయుక్త ఆధ్వర్యాన సాయంత్రం శ్రీ పడాల రామారావు అధ్యక్షతను బహిరంగసభ జరిగింది.

శ్రీ పినినింటి సత్యనారాయణ స్వాగతం చెప్పారు.

శ్రీ పడాల రామారావు మాట్లాడుతూ జిల్లాలోని మెరక ప్రాంతాలను కరువుప్రాంతంగా ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించినా మాదేం ట్లుగా ఈ ప్రాంతాలలో పంటలు లేక పోయినా ప్రభుత్వం ఒక్కరూపాయయినా ఖర్చు పెట్టలేదని విమర్శించారు.

కార్మిక నాయకులు శ్రీ ఎ. వి. రమణయ్య మేడే ప్రాముఖ్యాన్ని వివరించి ఎనిమిది గంటల పనికోసం తుపాకీ వాల్పులకు గురైన చికాగో కార్మికుల రక్తంనుండి ఎర్రజండా జన్మించిన గాథను వివరించారు.

ప్రభుత్వ కార్మిక విధానాలను విమర్శిస్తూ ఆయన ఇలా అన్నారు:

నల్లగొండజిల్లా సూర్యాపేట తాలూకా కమ్యూనిస్టుపార్టీ జనరల్ బాడీ సమావేశం మే 9 న నాగారంలో జరుగుతుందని, కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ పంద్ర రాజేశ్వరరావు హాజరవుతారని తాలూకా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ జి. పిచ్చిరెడ్డి ప్రకటిస్తున్నారు. సభ్యులు, సానుభూతిపరులు తప్పక హాజరుకావాలని ఆయన కోరుతున్నారు రాత్రికి బహిరంగసభ వుంటుంది.

ఉత్తర వియత్నాం ప్రజలపై విచక్షణా రహితంగా బాంబులు

రస్సెల్ ట్రిబ్యునల్ ముందు అమెరికా ప్రొఫెసర్ సాక్ష్యం

స్టాక్‌హోం, మే 4

ఉత్తర వియత్నాం ప్రజలపై అమెరికా కావాలనే పద్ధతి ప్రకారం బాంబు దాడులు చేస్తున్నదని అమెరికా ప్రొఫెసర్ జె. బి. నియులాండ్స్ ఇంకనుక ప్రారంభమయిన బెర్ట్రాండ్ రస్సెల్ ట్రిబ్యునల్ ముందు చెప్పారు.

వియత్నాంలో అమెరికా యుద్ధ నేరాలపై యీ ట్రిబ్యునల్ విచారణ జరిపిస్తూన్న పథకం వాతావరణ విషయమే.

కాలిఫోర్నియా విశ్వ విద్యాలయంలో ప్రొ॥ జె. బి. నియులాండ్స్ బయోకెమిస్ట్రీ లెక్చరర్‌గా పనిచేస్తున్నారు.

"పాఠశాలలమీద, వర్సిటీలమీద, హాస్పిటళ్ళ మీద, ఫ్యాక్టరీలమీద అమెరికాబాంబులు దాడులుగా బాంబుదాడులు చేశాయని ఆయన అన్నారు.

వివిధ రకాల బాంబులతో గ్రామాలపై గ్రామ హిట్లర్లపై విచక్షణా రహితంగా బాంబులు వేశాయని ఆయన అన్నారు.

1966 లో తాను వెనకాసుండి ప్రవాసం వచ్చానని, తను ప్రజాతంత్ర వాదినని, అధ్యక్షులు జాన్సన్ కే ఓటు చేశానని తాను అయన చెప్పారు.

మార్చిలో తాను హోచిమిన్‌ను సందర్శించానని పట్టుబడ్డ యిద్దరు అమెరికా పైలట్లలో ఇంటర్వ్యూ జరపానని చెప్పారు.

బాంబులను ఉపయోగించడంపై ఈయన తన నివేదికను యిచ్చారు.

బీర్ ఫ్యాక్టరీ తిరిగిచ్చివారి వశం

ఇండొనేషియా ప్రభుత్వంచే పరిశ్రమల విజాతీయకరణ

జకార్తా, మే 4

లోగడ సుకర్నో ప్రభుత్వం జాతీయం చేసిన ఒక బీరు వారి బీరు పరిశ్రమను సుహార్తో సైనిక ప్రభుత్వం యీ రోజు తిరిగి దాని విదేశ యజమానులకు అప్పగించింది.

బ్రిటిష్ వారికి చెందిన ఒక మోటారు ఫ్యాక్టరీని, బెల్జియం దేశస్థులకుచెందిన మరో సిగరెట్ ఫ్యాక్టరీని కూడా నూతన ప్రభుత్వం యీ మధ్యనే పూర్వపు విదేశీ యజమానులకు దత్తం చేసింది.

యూరప్ కమ్యూనిస్టు పార్టీల సభపై చైనా దూషణ

నవ చైనా వార్తా సంస్థ ప్రకటన

పెకింగ్, మే 4

ఇటీవల జరిగిన యూరప్ కమ్యూనిస్టు పార్టీల మహాసభను తన సహజ పోరిమిలో గర్హిస్తూ నవ చైనా వార్తాసంస్థ నేడు ఒక ప్రకటన చేసింది. తూర్పు జర్మనీ కమ్యూనిస్టుపార్టీ నాయకుడు వాల్టర్ ఉల్బ్రిక్టు, హంగేరీ నాయకుడు వ్లాడిమిర్ గోముల్కా, చెకోస్లావేకియా నాయకుడు అంటోనిన్‌నోవోట్నీ, బల్గేరియా నాయకుడు బోచోర్ జివికోవ్, హంగేరి నాయకుడు జానోస్ కాదర్‌లను యీ ప్రకటన పేరు పేరు పడునన తిట్టిపోసింది.

"ప్రాచ్యానికి చెందిన రాడెట్ ముతా, ఇటలీకి చెందిన లోంగో మూక. గ్రేటన్ బ్రిటిష్ మూక ఇజరాలీ (అమానవీయ, స్వయిన్ విప్లవోద్యమ నాయకురాలు) మొదలైన" వారంతా ద్రోహులని యీ ప్రకటన నామకరణం చేసింది.

సోవియట్ నాయకులు, తెరవెనుక మంతనాలాడి, ప్రైవేటు వ్యతిరేక బృందం సంఘటనా నిర్మాణంచేయడం విఫల యత్నం చేశారనీ, యూరప్ కమ్యూనిస్టుపార్టీల సమావేశం దివాళాకోరుల సమావేశమనీ యీ ప్రకటన నిందించింది.

చైనాపై అమెరికా విమాన దాడి

అమెరికా సోవియట్ కుట్ర ఫలితమట !

పెకింగ్, మే 4

అమెరికాతో సోవియట్ యూనియన్ చేసిన కుట్ర ఫలితమే యీ వారం చైనా భూభాగంపై అమెరికా విమానదాడిఅని అరోపిస్తూ పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయం గోడలమీద యీరోజు కొన్ని పోస్టర్లు ప్రత్యక్షమైనవి.

"సోవియట్ రిపబ్లిక్కులారా వైదొలగండి" "కామ్రేడ్సూ, బ్రెజ్నెవ్‌ను ఉరితీస్తాం" అంటూ 5 వందల మంది చైనీయులు నిన్న రాత్రి సోవియట్ కార్యాలయం ముందు కేకలు పెట్టారు.

(మే 2 వ తేదిన 4 అమెరికన్ విమానాలు చైనాలోని క్వాంగ్ సీ రాష్ట్రం మీద బాంబులు వేసినట్లు చైనా ప్రభుత్వం ప్రకటించింది.

తూర్పు జర్మనీకి త్వరలోనే అరబ్ రిపబ్లిక్ గుర్తింపు

కైరోలో చర్చలు

కైరో, మే 4

జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ (తూర్పు జర్మనీ)ను గుర్తించే విషయం, తూర్పు జర్మనీ - ఐక్య అరబ్ రిపబ్లిక్ విదేశాంగ మంత్రుల మధ్య నేడు యిక్కడ చర్చలు ప్రారంభమైనవి.

తూర్పు జర్మనీ విదేశాంగ మంత్రి అలోయిస్ బ్రస్తెంక కైరోలో వున్నారు.

పశ్చిమ జర్మనీ ఇజ్రాయిల్‌ను గుర్తించి నందుకు ప్రతీకారవశగా తాము తూర్పు జర్మనీని గుర్తించేందుకు సుముఖంగావున్నామని అరబ్ రిపబ్లిక్ అధ్యక్షుడు యిదివరకే ప్రకటించారు.

ఇజ్రాయిల్‌ను గుర్తించిన పశ్చిమ జర్మనీ తర్వాత నిరసించిన 9 అరబ్ దేశాలు ఇదివరకే ఆగ్రహంతో తెగతెంపులు చేసుకున్నవి, పౌడీ అరేబియా, జోర్డాన్ దేశాలు మాత్రం అప్పుడు ఇందుకు సుముఖత చూపలేదు. అరబ్ రిపబ్లిక్‌కూ, సిరియాకు తూర్పు జర్మనీలో కాన్సులేట్ కార్యాలయాలున్నవి.

విజయవాడలో అగ్నిప్రమాదం

(విశాలాంధ్ర విలేకరి)

విజయవాడ, మే 4

విజయవాడ పట్టణంలో నేటి సాయం తం 7 గంటలకు ఏలూరు రోడ్డులోని విజయవాడ టింబరు డిపో వెనుక వైపున అగ్ని ప్రమాదం సంభవించిన ఫలితంగా 10 కుటుంబాలకు పైగా నిరాశ్రయులయ్యారు.

5 పూరి యిండ్లలో నివసిస్తున్నవారి అస్తిపాస్తులన్నీధ్వంసమైపోయాయి దాదాపు రు. 30 వేల నష్టం జరిగిననట్లు అంచనా వేస్తున్నారు.

ఒక భాగంలో నివాసముంటున్నవారి బిడ్డ దీపపు బుడ్డిపట్టుకొని తన దుస్తులను తీసుకొంటుండగా దుస్తులకు నిప్పు అంటుకొనడం మూలంగా ఈ అగ్నిప్రమాదం సంభవించిందని ఆ గృహ యజమానురాలు విజయవాడ తహశీల్దారుగారికి చెప్పింది. బాలిక పేరు గోరి.

ప్రమాద స్థలానికి అగ్నిమాపక దళ యంత్రాలు వచ్చి మంటలను ఆర్పాయి. ప్రక్కనే ఉన్న ఒకటి, రెండు పాకలు రక్షింపబడ్డాయి.

నిరాశ్రయులకు దగ్గరలోనున్న ఒక హోస్టలులో వసతి ఏర్పాటు చేశారు.

నిరాశ్రయ కుటుంబాలకు తక్షిణ సహాయంగా విద్యుత్ సరఫరా చేసే ఏర్పాటును తహశీల్దారు చేశారు.

ఆ యిండ్లలో నివాసముంటున్న స్త్రీలు, బాల బాలికలు పలువురు విలపించారు. పేలవి ప్రజలు అగ్ని ప్రమాదవశం వచ్చుట విచ్చేశారు.

'దేశోద్ధారకుని శతజయంతి ఉత్సవ సన్నాహాలు

హైదరాబాద్, మే 5

దేశోద్ధారక నాగేశ్వర పంతులు శతజయంతి ఉత్సవ సంఘం నేడిక్కడ 'ఆనంద నిలయం'లో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి అధ్యక్షతన సమావేశమై, పెద్ద ప్రభుత్వ భవనానికి 'దేశోద్ధారక భవనం'గా నామకరణం చేయాలని నిర్ణయించారు.

నేటి సమావేశానికి శ్రీయుతులు కాకాని వెంకటరత్నం, పాత్రుడ్డ రాజగోపాలరావు, వేముల కూర్మయ్య, తెన్నేటి విశ్వనాథం, గొతులప్పన్న, శివలింగ రాధాకృష్ణ, పిన్నమనేని సభ్యులంతా హాజరయ్యారు.

దేశోద్ధారుని స్మృత్యర్థం లిస్టర్ స్క్వాంను జారీచేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. ప్రత్యేక సంచికను ప్రకటించాలని, విజయవాడలో దేశోద్ధారుని విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని నిర్ణయించారు.

దేశోద్ధారుని పేర మూడు యూనివర్శిటీలలో ఉత్తమ విద్యార్థులకు స్వర్ణపతకాలు యిచ్చేందుకు మూడువేల మొత్తాన్ని డిపాజిట్ చేయాలని నిర్ణయించారు.

ఈ శత జయంత్యుత్సవాలకు లక్షరూపాయలనిధి వసూలుచేయాలని తీర్మానించారు.

ఈ నిధికి ముఖ్యమంత్రి రు. 501/- శ్రీ కాకాని రు. 250/- శ్రీ వేముల కూర్మయ్య 116/.. శ్రీ కాత్రగడ్డ రాజగోపాలరావు రు. 116/- లు విరాళంగా యిచ్చారు.

పంజాబ్ మంత్రివర్గ విస్తరణ

వండీమర్, మే 5

పంజాబ్ ముఖ్యమంత్రి వర్గంలో నేడు మరో కేబినెట్ హోదాగల మంత్రి, ఇద్దరు స్టేట్ మంత్రులు, ఇద్దరు డిప్యూటీ మంత్రులు చేర్చుకోబడ్డారు.

కొత్త మంత్రులందరూ నేటి ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాష్ట్రగవర్నర్ శ్రీ ధర్మవీర్ కొత్త మంత్రులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

కొత్తగా మంత్రివర్గంలో చేర్చుకోబడిన వారు :

క్యాబినెట్ మంత్రి శ్రీ బల్వంత్ సింగ్. స్టేట్ మంత్రులు : శ్రీయుతులు బలూరామ్, గుర్మీత్‌సింగ్.

డిప్యూటీ మంత్రులు: శ్రీయుతులు తిక్కా జగ్దేవ్ సింగ్, శివచంద్.

శ్రీ గుర్మీత్‌సింగ్ గతంలో కాంగ్రెస్ మంత్రివర్గంలో డిప్యూటీ మంత్రిగా ఉన్నారు. ఆయన ఈ రోజు ఉదయం కాంగ్రెస్‌ను వదలి ఐక్య సంఘటనలో చేరారు.

మిగతావారు ఇంతకుముందే కాంగ్రెస్‌ను వదలి ఐక్యసంఘటనలోకి వచ్చినవారు.

రాష్ట్రమంత్రివర్గంలో 5 గురు చేరటంతో పంజాబ్ ఐక్యసంఘటన మంత్రివర్గసభ్యుల సంఖ్య 18 కు చేరింది. ఏడుగురు క్యాబినెట్ మంత్రులు, ఇద్దరు స్టేట్‌మంత్రులు, ఆరుగురు డిప్యూటీమంత్రులు ఒక పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శి.

కంకిపాడు సమితి అధ్యక్షుని పై అవిశ్వాస తీర్మానం

వ్యతిరేకించుతూ కమ్యూనిస్టు సర్పంచ్‌ల ప్రకటన

విజయవాడ, మే 4

కాంగ్రెసులో ప్రస్తుతం అధికార గ్రూపుకు సంబంధించినవారు కొందరు రాజకీయ కక్షతో కంకిపాడు సమితి అధ్యక్షులైన శ్రీ పల్లాపు పూర్ణచంద్రరావుగారిపై అవిశ్వాస తీర్మానం తీసుకొని వచ్చుటకు తీవ్ర ప్రయత్నములు చేయుచున్నారు

కంకిపాడు బ్లాకు కమ్యూనిస్టుపార్టీ, విజయవాడ తాలూకా కమ్యూనిస్టుపార్టీ (మార్క్సిస్టు) కమిటీల ఆదేశాలను పురస్కరించుకొని పుమయ కమ్యూనిస్టుపార్టీలకు చెందిన సమితిలోని సభ్యులు, సానుభూతిపరులైన సర్, పంచ్‌లుగా వున్న మేము అట్టి అవిశ్వాస తీర్మానమునకు వ్యతిరేకించుటకు ప్రకటించుచున్నాము అవిశ్వాస తీర్మానమును వ్యతిరేకించవలసిందిగా సోదర సర్పంచ్‌లకు విజ్ఞప్తి చేయుచున్నాము

ఈ ప్రకటనపై శ్రీ వి. కె. ఆర్. వి. కోటేశ్వరరావు (తుమ్మలూరు) మండవ వెంకటనారాయణ (పెనుమకూరు), గన్నె బసవరావు (పల్లూరు), దేవభక్తుని వెంకటేశ్వరరావు (కాటూరు), వెల్లంకి వెంకటరత్నం (కోలవెన్ను) సంతకాలు చేశారు.

స్వతంత్రపార్టీ సర్పంచ్‌ల ప్రకటన

విజయవాడ, మే 4

కంకిపాడు పంచాయితీ సమితి అధ్యక్షులైన శ్రీ పల్లాపు పూర్ణచంద్రరావుగారిపై అధికార కాంగ్రెసువారు ప్రతిపాదించిన తన పెట్టిన అవిశ్వాస తీర్మానము వారి రాజకీయ ప్రయోజనాలదృష్ట్యా చేస్తున్న ప్రయత్నం కనుక, స్వతంత్రపార్టీ సర్పంచ్‌లు అవిశ్వాస తీర్మానంతో ఎటువంటి సంబంధం పెట్టుకోకూడదని కృష్ణాజిల్లా స్వతంత్రపార్టీ కార్యదర్శి శ్రీ వి. వెంకటేశ్వరరెడ్డిగారు ప్రకటించారు.

జిల్లా కార్యదర్శి ప్రకటన యథాలాగా యిచ్చిన ఆదేశమునుసరించి కంకిపాడు సమితిలోని స్వతంత్రపార్టీ సర్పంచ్‌లైన శ్రీ వల్కా శ్రీరామచంద్రమూర్తి (కంకిపాడు), శ్రీ దండమూడి దశరథరామయ్య (తెన్నేరు) కలసి ఒక సంయుక్త ప్రకటనలో సమితి అధ్యక్షునిపై తలపెట్టిన అవిశ్వాస తీర్మానంతో తామెట్టి సంబంధం పెట్టుకోమని తెలియజేశారు.

కాంగ్రెస్‌వాదుల తెలివితక్కువ వైఖరి

ధాన్య సేకరణను వ్యతిరేకించటంపై కేంద్ర ఆహారమంత్రి (శ్రీజగ్జీవనరామ్ విమర్శ)

వారణాసి, మే 4

ఉత్తర ప్రదేశ్ ఐక్యసంఘటన ప్రభుత్వం తలపెట్టిన ధాన్య సేకరణ పథకాన్ని, కొంతమంది కాంగ్రెస్ వాదులు వ్యతిరేకిస్తున్నారని, ఇది పూర్తిగా 'తెలివి తక్కువపని' అని కేంద్ర ఆహార మంత్రి శ్రీ జగజీవనరామ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

ధాన్య సేకరణ పథకాన్ని సమర్థవంతంగా అన్ని స్థాయిలలోనూ, అమలు జరిపితే ధరల స్థిరీకరణకు దోహదం కాగలదని ఆయన అన్నారు.

బెంగాల్ సహాయంచేసేందుకు కేంద్రం నిరాకరణ

శ్రీ అజయ్‌ముఖర్జీ వెల్లడి

కలకత్తా, మే 4

పట్టణాల్లో రేషనింగ్ అమలులో వున్న ప్రాంతాలలో బియ్యం అమ్మకంలో వచ్చే నష్టాలకు ఫలితంగా రాష్ట్రప్రభుత్వానికి వచ్చే నష్టంలో కొంత భాగాన్ని పైకం భరించడానికి కేంద్రం నిరాకరించిందని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌ముఖర్జీ నేడిక్కడ వెల్లడించారు.

దాన్యం కొనుగోలు ధర పెరుగుదల రు. 5 లు పెంచినప్పటికీ బియ్యంధర పెంచరాదని తాము నిర్ణయించుకున్నామని ఆయన చెప్పారు. ఇందు వల్ల ఎంత నష్టమొస్తుందో ఖచ్చితంగా లెక్క గట్టలేదని అన్నారు. ఇంతకు ముందు వేసిన అంచనాల ప్రకారం $4\frac{1}{2}$ కోట్ల రూపాయల నష్టం వస్తుందని అంచనా వేయబడిందని, ఈ మొత్తంలో కొంత నష్టాన్ని భరించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందని ఆయన అన్నారు.

ఇటీవల రాష్ట్రంలో జీవితావసర వస్తువుల ధరలు పెరగటంపట్ల ఆయన తీవ్ర ఆగ్రహాన్ను వ్యక్తంచేశాడు. వచ్చే రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఈ సమస్యను చర్చిస్తామని ఆయన అన్నారు.

మే 9 నుంచి రాష్ట్రాల కార్మిక మంత్రుల సభ

జాతీయ కార్మిక విధానంపై చర్చ

న్యూఢిల్లీ, మే 4

ఈ నెల 9 వ తేదీన ఇక్కడ ప్రారంభం కానున్న కార్మిక సమావేశములలో జాతీయ కార్మిక విధానం. కాంగ్రెసేతర ప్రభుత్వాల ఎదుట వారి శ్రామిక కార్మికులకు సంబంధించిన విషయాలను నమోదుచేస్తారు.

సనత్‌నగర్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి

హైదరాబాద్, మే 4

సనత్‌నగర్ వద్ద ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించే విషయం రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

హైదరాబాద్‌లో

ఆర్. టి. సి. కార్మికుల ప్రదర్శన

మే 9 వ తేదీ సమ్మెకు సన్నాహంగా

('విశాలాంధ్ర' విలేకరి)

హైదరాబాద్, మే 4

30 శాతం జీతాల్కాలికభృతి సాధనకు మే 9 నుండి ప్రారంభించనున్న నిరవధిక సమ్మెకు సన్నాహంగా రాష్ట్రవ్యాపితంగా జరిగిన సమీకరణ వారం సందర్భంగా నేటి సాయంత్రం హైద్రాబాద్‌లో ఆర్. టి. సి ఉద్యోగులు బ్రహ్మాండమైన ప్రదర్శన జరిపారు.

ప్రదర్శనానంతరం ఫతేమైదాన్‌లో జరిగిన సభలో ఆర్. టి సి ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీ మక్దుం మొహియుద్దీన్ ప్రసంగిస్తూ మేనేజ్‌మెంటు కార్మికుల కోర్కెలను అంగీకరించకపోతే నిరవధిక సమ్మె తప్పదని స్పష్టం చేశారు.

మే 9 నుండి ప్రారంభం కానున్న నిరవధిక సమ్మెనుపురస్కరించుకొని సమీకరణ వారాన్ని జయప్రదమవనిదిగా ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు శ్రీమక్దుం మొహియుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. రాములు, కోశాధికారి శ్రీ అంజాన్, కేంద్ర కమిటీ సభ్యులు శ్రీ హరిహరరావు, శ్రీ అబ్రహం తదితరులు నాయకత్వం వహించారు.

ప్రదర్శకులు, "కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి" "జీతాల్కాలిక భృత్యం యిచ్చితీరాలి" ఆర్. టి. సి. ఉద్యోగుల యూనియన్ జిందాబాద్ అనే నినాదాలుయిస్తూ, జరిపిన ఈ ప్రదర్శన ప్రధాన వీధుల గుండా నడుస్తూన్నప్పుడు పెద్ద సంచలనము కలుగచేసింది.

శ్రీ మక్దుం ప్రసంగం

ఫతేమైదాన్‌వద్ద జరిగిన ఈ సభలో శ్రీ మక్దుం ప్రసంగిస్తూ, కార్పొరేషన్ అధికారులతో సంప్రదింపులు భగ్నమయినప్పటికి ప్రకటించారు. కార్మికుల న్యాయమైన కోర్కెలు కార్పొరేషన్ అంగీకరించకపోతే మే 9 నుండి నిరవధిక సమ్మె తప్పదని అందుకు కార్మికులంతా సన్నద్ధులవుతున్నారని హర్షధ్వానాల మధ్య శ్రీ మక్దుం ప్రకటించారు.

ఆర్. టి. సి. మేనేజ్‌మెంటు దయాదాక్షిణ్యాలు కావాలన్నట్లుగా పిసినిగొట్టి పద్ధతిని కొనసాగిస్తుందనీ తమ కార్మికుల కోర్కెలు కంగీకరించుటకు తగిన ఆర్థిక స్తోమతు లేదని సాకు పాటనే వల్లిస్తున్నాడు. కార్పొరేషన్ ఆదాయము 9 కోట్లు యీ పాయల నుండి 14½ కోట్లకు పెరిగిందని యీ సంవత్సరము 5 లక్షలు లాభము వస్తున్నదని వారి లెక్కలే చెప్తున్నాయి. అయినప్పటికి ఆర్థిక స్తోమత లేదనే సాకుతో కార్మికుల శ్రమని దోపిడీ చేయుటకు కార్మిక వర్గము సహించరాని సర్వత్ర స్థితులు ఒత్తి ప్రతిఘటిస్తుందని ఆయన స్పష్టం చేశాడు.

ఆర్. టి. సి. కార్మికులు మే 9 నుండి కొనసాగించబోతున్న నిరవధిక పోరాటానికి అయత్తమవుతున్న సందర్భంలో కొందరు యిదివరకటి యూనియన్‌లో బాధ్యులుగా వున్నవారు, ఐ. యన్. టి. యు. సి. కోమిలాఖత్ అయ్యి చేస్తున్న పనిచిన్న కార్యకలాపాలను గర్హించాలి కార్మికుల న్యాయమైన కోర్కెలకోసం విజేతలు విస్మరించి పోరాడాలని ఇచ్చకుల వారి. వారి రాజకీయ అభిప్రాయాలు అనవసరమైన అవసరము లేదనీ, రేపు జరగబోవున్న సమ్మెలో ఐ. యన్. టి. యు సి. వెనకాల వున్న కార్మికులు అలాగే బహిష్కారణ కమిటీ వెనుకవున్న కార్మికులు గూడా స్ట్రాంగ్‌గా వున్నారన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు.

కార్మికవర్గము తమ కోర్కెల సాధనకై చేస్తున్న పోరాటములో అనైక్యతే విరికకు, తెచ్చిపెట్టి బహిష్కారణకు విధానము కలిగిస్తున్నదనీ కార్మికులని ప్రోత్సాహించి యజమానులు, పెత్తందార్లుగా వర్గాలలో నిలబడిపోతారు. వీరిని కార్మిక వర్గము క్షమించదని ఆయన అన్నారు.

ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి ప్రకటన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వి. వీరాస్వామి నేడిక్కడ ప్రకటన యిస్తూ ఆర్. టి. సి. ఉద్యోగుల కోర్కెలను నిరాకరిస్తూ మేనేజ్‌మెంటు పూర్తి అన్యాయమైన వైఖరి తీసుకొన్నదని తెలిపారు. మే 9 నుండి ప్రారంభం అయ్యే ఆర్. టి. సి. ఉద్యోగుల పోరాటం మొదట ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగులు కూడా ఉంటారని తెలిపారు.

ఆర్. టి. సి. కార్మికుల ఆందోళనకు హోటల్ కార్మికుల తోడ్పాటు

హైదరాబాద్, మే 4

ఆర్. టి. సి. ఉద్యోగుల న్యాయసమ్మతమైన కోర్కెలను అమలుపరచవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ జంట నగరాల హోటల్ కార్మికుల సర్వసభ్య సమావేశం తీర్మానించింది.

మే దినోత్సవం సందర్భంగా మే 1 వ తేదీన జరిగిన ఈ సమావేశానికి యూనియన్ అధ్యక్షులు శ్రీ నలాం షాహిది అధ్యక్షత వహించారు.

సమావేశం అనంతరం పెద్ద ప్రదర్శన జరిగింది. ఈ ప్రదర్శన అఫంజా గేటువద్ద ప్రారంభమై సాంపల్లి, అబిడ్స్ రోడ్డు, మొజాంజాహి మార్కెట్‌ల వరకు సాగింది. ఈ ప్రదర్శనకు శ్రీ యతమ నలాం షాహిది. టి. పి. కె. నాయర్, పేర్‌బండ్, సి. బాలకృష్ణన్, హెచ్. వి. నగేష్, వీరన్నలు నాయకత్వం వహించారు.

ప్రముఖోద్యోగుల, వర్క్‌చార్జిడ్ ఉద్యోగుల రిట్రెంచిమెంటును నిలుపుదల చేయాలని తీర్మానించారు.

హోటలు కార్మికులకు పునర్నిర్మించిన పేమ్ కమిటీని ప్రకటించాలని కోరారు.

నిజాం స్వంత కమతం పని వారలను 14 వేల మందిని రిట్రెంచి చేయడం అక్రమమని తెలుపుతూ తమ తీవ్ర ఆవేదనను వ్యక్తం చేశారు. (పి. పి)

మితవాద మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు

జయప్రకాశ్ ఆతురత

లేకపోతే సైనిక తిరుగుబాటు తప్పదని బెదిరింపు

న్యూఢిల్లీ, మే 5

కేంద్రంలో కాంగ్రెస్‌పార్టీ ఇతర పక్షాలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని లేకపోతే సైనిక తిరుగుబాటు సంభవమని సర్వోదయ నాయకులు శ్రీ జయప్రకాశ్ నారాయణ పి. టి. ఐ. విలేకరికిచ్చిన ప్రత్యేక యింటర్వ్యూలో పునరుద్ఘాటించారు.

కాంగ్రెసుపార్టీ 'కాన్సి' ఇతర పార్టీలతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయటం లేక సైనిక తిరుగుబాటు. రెండే ఈనాడు దేశంయెదుర్కొన్నపూర్వాలన్న అభిప్రాయాన్ని ప్రజలలో ఎనికట్టుటకు ప్రచారం చేస్తున్న శ్రీ జయప్రకాశ్ ప్రవర్తన ఇక్కడ ప్రగతిశీల రాజకీయ వర్గాలలో ఏమ్మయం కల్గిస్తున్నది.

సైనిక తిరుగుబాటుకు సిద్ధమవుతూ రాలేక ఇతరపార్టీలతో కలిసి మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు అంగీకరిస్తారా అని శ్రీ జయప్రకాశ్ నారాయణ కాంగ్రెస్‌వారిని బెదిరిస్తున్నారని ఆ వర్గాలంటాయి పేర్కొన్నాయి.

ఏ పార్టీలతో కలిసి కాంగ్రెస్ మిశ్రమ ప్రభుత్వాన్ని స్థాపించాలని మీరు కోరుతున్నారా అన్న ప్రశ్నకు శ్రీ జయప్రకాశ్ సమాధానమిస్తూ ఆ విషయం తేల్చుకోవలసింది కాంగ్రెస్‌పార్టీ అన్నారు.

కామరాజ్-ఇందిర చర్చలు

న్యూఢిల్లీ, మే 4

కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ నేడిక్కడ సుమారు 1 గంట ఇందిరాగాంధీతో 45 నిమిషాలసేపు చర్చలు జరిపారు.

వియత్నాంపై అమెరికా యుద్ధ ఖర్చు

రు. $16\frac{1}{4}$ వేల కోట్లకు పెంచేయ

అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒప్పందం పట్ల భారత్ వైఖరి

ఢిల్లీలో శ్రీ చాగ్లా వివరణ

న్యూఢిల్లీ, మే 5

అణ్వస్త్ర విస్తరణ నిరోధక ఒడంబడికకు సంబంధించిన ముసాయిదా భారతదేశానికి ఆంగీకార యోగ్యంగా లేదని విదేశాంగ వ్యవహారాలమంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా నిన్న ఇక్కడ స్పష్టంచేసారు.

అణ్వాయుధాలలోనే కాకుండా అణుశక్తి తక్ష శిక్షణలో కూడా గుత్తపెత్తనానికి ఇది దారి తీయగలదని, ఇటువంటి ఎక్కువ తమైన ఒడంబడికపై సంతకం చేసే స్థితికి భారతదేశం దిగజారదని శ్రీ చాగ్లా చెప్పినట్లు తెలుస్తోంది.

కాంగ్రెస్ పార్లమెంటరీ సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ చాగ్లా పై వివరాలు తెలియజేశారు.

పాకిస్తాన్‌కు అమెరికా చేస్తున్న ఆయుధ సహాయం, భారతదేశ భద్రత దృష్ట్యా చాలా ప్రమాదకరమని, అత్యంత తీవ్రమైన విషయమని తెలియజేశారు

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా విషయంపై మాట్లాడుతూ, అమెరికా తాను విడిభాగాలను మాత్రమే పాకిస్తాన్‌కు సరఫరా చేస్తున్నానని తప్పించుకొన జూస్తున్నదని శ్రీ చాగ్లా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

అటవీ శాఖ

సామిల్లు డివిజను – రాజమండ్రి

నోటిఫికేషను

ఇంతకు మునుపు తెలియజేయిన దేమనగా, రాజమండ్రిలోని గవర్నమెంటు సామిల్లులో మారుతూ కలప రసాయనికమైన హార్సు చేయబడి విల్లరగా, సరసమైన ధరలకు అమ్మబడును. వలయువారు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజను, రాజమండ్రి వారిని సంప్రదింపవలెను.

ఫోన్ నెం. 658

[సం] పి రంగారావు,

జిల్లా ఫారెస్టు ఆఫీసరు,

సామిల్లు డివిజను, రాజమండ్రి.

టెండరు నోటీసు

గుంటూరుజిల్లా పినుకొండ పంచాయితీలో రెండు రోడ్లు గ్రెయినులు కట్టుటకున్ను, సిమెంటు దడ్డు బిన్నులు నడ్డలు చేయుటకున్ను ది 16-5-67 తేదీ సాయంత్రము 4 గంటలవరకు పంచాయితీ యెగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలు టెండర్లు తీసుకోబడి అదేరోజు 4.30 గంటలకు తెరువబడును. రెండు గ్రెయినులకు 5 ఎర్త్రెంటు దొప్పున రు 280 లు సు. డ్డు బిన్నులకు రు 40 లును టెండరు డిపాజిట్టు కలవరెను. డిపాజిట్టు లేనివిగాని, సకాలములో రాని టెండర్లుగాని రిజెక్టు చేయబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకోవచ్చును.

[సం] జి ఏ. కరీం,

ఎక్జిక్యూటివు ఆఫీసరు,

పినుకొండ గ్రామ పంచాయతి.

ది. 3-5-1967.

టెండరు ప్రకటన

విజయవాడ తాలూకా బొడ్డపాడు గ్రామ పంచాయతీలోని యీ దిగువ వర్కులకు సీల్డు టెండర్లు పంచాయతీ సర్పంచ్‌గారిచే ది. 11-5-67 తేదీ సాయంత్రం 3 గంటల వరకు పంచాయతీ ఆఫీసువద్ద తీసుకొనబడును అదే రోజు సాయంత్రము 4 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షములో టెండర్లు తెరువబడును. ధరావతు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు పనివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవలెను.

పని వివరము

1. బొడ్డపాడు గ్రామ పంచాయతీ బస్‌స్టాండ్ నిర్మాణము చేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు 2700
   ధరావత్తు రు 135
2. బొడ్డపాడు గ్రామ పంచాయతీ ఆంధ్ర రత్న రోడ్ పట్టిరోడ్ వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు 1000
   ధరావత్తు మొత్తం రు 50

[సం] యస్ కుటుంబరావు,

సర్పంచ్,

గ్రామ పంచాయతీ, బొడ్డపాడు.

టెండరు నోటీసు

కాట్లు తాలూకా బొడిపాలం గ్రామ పంచాయతీకి 1967-68 సంవత్సరములకు కావలసిన డీజిల్ అయిలు, ఇంజిను అయిలు సప్లయి చేయుటకుగాను ది 15-5-67న తేదీన సాయంత్రము 3 గంటల వరకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడును. అదే తేదీ సాయంత్రము 3.30 గంటలకు హాజరయిన టెండరుదారుల ఎదుట టెండర్లు తెరువబడును. మిగతా వివరములు పంచాయితీ కార్యాలయము నుండి పొందవచ్చును.

[సం] వి జగన్మోహనరావు,

కార్యనిర్వహణాధికారి.

గ్రీసులో సైనిక ప్రభుత్వ నియంతృత్వ చర్య

200 కార్మిక సంస్థల రద్దు : ఆస్తిపాస్తుల స్వాధీనం

ఏథెన్సు, మే 4

గ్రీసులో ఇటీవల ఏర్పడిన మితవాద అభివృద్ధి నిరోధక సైనిక నియంతృత్వ ప్రభుత్వం దేశంలోని 200 కార్మిక సంఘాలను, సంస్థలను రద్దుచేసి, వాటి ఆస్తిపాస్తులను స్వాధీనం చేసుకొన్నట్లు నేటి రాత్రి అధికార ప్రకటన వెలువడింది

సైనిక చట్టం క్రింద ఈ చర్య గైకొన్నట్లు ప్రధాన సైన్యాధిపతి ప్రకటించారు

వియత్నాం యుద్ధ విస్తరణకు అమెరికా పథకం

55 వేల సైనికులను అదనంగా పంపాలని మాక్‌నమారా ప్రకటన

వాషింగ్టన్, మే 4

వియత్నాం యుద్ధానికి అదనంగా అమెరికా సైనిక బలగాలు అవసరమని అమెరికా రక్షణమంత్రి మెక్‌నమారా నిన్న అమెరికా కాంగ్రెసు సమావేశంలో మాట్లాడుతూ అన్నారు.

వియత్నాంలో ప్రస్తుతం 4,15,000 మంది అమెరికా సైనికులున్నారు. అదనంగా 55,000 మంది సైనికులను పంపడానికి పథకాలు వేశారు

వియత్నాం యుద్ధానికి అదనపు సైనిక బలగాలు కావాలని తన సైనిక సలహాదారులు సిఫారసు చేస్తారనటంలో తనకెట్టి సందేహం లేదని అమెరికా అధ్యక్షులు జాన్సన్ నిన్న ఇక్కడ అన్నారు

శాంతి వైపు అమెరికా ప్రజల మొగ్గు

వియత్నాం యుద్ధ విషయంలో

న్యూయార్కు, మే 4

వియత్నాం యుద్ధం విషయంలో అమెరికా ప్రజలు శాంతివైపు మొగ్గుచున్నారని, వియత్నాం యుద్ధాన్ని త్వరలో ముగించని పక్షంలో ఈ వైఖరి పెరుగుతుందని ప్రజాభిప్రాయ సేకరణకర్త డాక్టర్ జారి నేడిక్కడ అన్నారు

క్రిస్టియన్ సైన్స్ మానిటార్‌కు ఆయన యిచ్చిన ఇంటర్వ్యూను నేటి ఉదయపు సంచికలో ప్రచురించారు.

వియత్నాం యుద్ధంలో అమెరికా పాత్రను బలపరిచే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నదని కూడ ఆయన తెలిపారు.

వియత్నాం యుద్ధంలో అమెరికా పాత్రను బలపరిచే వారి సంఖ్య క్రమంగా తగ్గుతున్నదని కూడ ఆయన తెలిపారు.

అమెరికా చే రాకెట్ ప్రయోగం

కేప్‌కెనెడి, మే 4

అమెరికా నేడు కేప్‌కెనెడి నుండి చంద్రగోళంపైకి 'అట్లాస్-ఎజీనా' రాకెట్‌ను ప్రయోగించింది. ఈ రాకెట్‌లో 'అర్టిటర్' అనే రోదసి నౌకను ఉంచారు. ఈ రోదసి నౌకలో అమర్చబడిన కెమేరా చంద్రగోళాన్ని ఫోటోలు తీయగలదని శాస్త్రజ్ఞులు ప్రకటించారు.

ఉత్తర వియత్నాంకు కోట్ల డాలర్ల సోవియట్ సాయం

మాస్కో, మే 4

1968 సంవత్సరంలో ఉత్తర వియత్నాంకు సోవియట్ యూనియన్ అనేక కోట్ల డాలర్ల సహాయం చేయడానికి అంగీకరించిందని కమ్యూనిస్టు వర్గాలు నేడిక్కడ వెల్లడించాయి. ఈ సహాయం సైనికంగానూ, ఆర్థికంగానూ. ఆహార పదార్థాల రూపేణా వుంటుంది.

ఉత్తర వియత్నాం ప్రధాని ఫామ్‌వాన్ డాంగ్ నాయకత్వాన, గరిష్ఠం ఉత్తర వియత్నాం ప్రతినిధివర్గం సోవియట్ యూనియన్‌లో పర్యటించినప్పుడు, యీసహాయం చేయడానికి సోవియట్ యూనియన్ అంగీకరించిందని యీ వర్గాలు తెలిపాయి.

పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధ సరఫరా

ఐ. యన్. టి. యు.సి జనరల్ కౌన్సిల్ ఖండన

బొంబాయి, మే 4

పాకిస్తాన్‌కు ఆయుధాలను సరఫరా చేయడానికి, ఆసియాఖండంలో శాంతికి విఘాతం కల్గించడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలను ఖండిస్తూ జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు జనరల్ కౌన్సిల్ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఆర్థిక సంక్షోభాన్ని అధిగమించడానికి వ్యవసాయ ఉత్పత్తిని పెంచాల్సిన ఆవశ్యకత ఉన్నదని పిలుపు తీర్మానం చేశారు.

అనుసరిస్తున్న ఆహార విధానాలు జాతి మిల్లులను తీసుకొనడానికి ప్లాన్ కార్పొరేషన్‌ను నియమించడానికి చేసిన ప్రతిపాదనను సమావేశం హర్షించింది.

వైద్య ఉద్యోగుల సంఘ కార్యదర్శి నిరాహార దీక్ష

శ్రీ మహబూబీ మృతిపై విచారణను డిమాండ్ చేస్తూ

హైదరాబాదు, మే 4

హైదరాబాద్‌లోని సరోజినీదేవి కంటి ఆస్పత్రి ఉద్యోగిని శ్రీమతి మహబూబీ మృతిపై విచారణ జరపాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ బ్రాంచి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ కార్యదర్శి శ్రీ జి రామచంద్రన్ ప్రధాన కార్యాలయం యెదుట నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఆమె మృతికి బాధ్యులైన అధికారిని శిక్షించాలని కూడ ఆయన కోరారు.

సరోజినీదేవి కంటి ఆస్పత్రి అధికారుల దౌష్ట్యానికి సస్పెన్షన్‌కు గురై ఆమె మృతి చెందారు. ఆదివారం మెడికల్ కార్యకర్తలు సగటున మూలంగా ఉస్మానియా ఆస్పత్రిలో ఈ నెల 2 వ తేదీన మృతి చెందారు

ఈ విషయాన్ని పరిశీలించడానికి కేంద్ర అసిస్టెంటు లేబరు కమిషనర్ యత్నాలు చేసిన సమావేశానికి అస్పత్రి అధికారులు హాజరుకాలేదు.

ఆస్పత్రి అధికారుల వైఖరిని ఖండిస్తూ వైద్యశాఖ డైరెక్టరు కార్యాలయం యెదుట ప్రతిరోజు ధర్నాలు జరపవలసిందిగా హైదరాబాదు బ్రాంచి మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ విజ్ఞప్తి చేసింది.

మైసూరు శాసనసభ సంక్షోభం

మూడవ రోజూ సడ సభా కార్యక్రమం కొనసాగని స్థితి

బెంగుళూరు, మే 4

నేడు, వరుసగా మూడవరోజు కూడా మైసూరు శాసనసభ కార్యక్రమం ఏమాత్రం కొనసాగలేదు.

6 వారాల శాసనసభ సమావేశ కాలాన్ని అయిదు రోజులకు కుదించడం లగ్గించినందుకు నిరసనగా ప్రతిపక్షం సభా కార్యక్రమాన్ని కొనసాగనీయకోవడం వల్లనూ, అంతర్గతవిభేదాలగాత రెండురోజులుగా సభా కార్యక్రమంలోని ఏ అంశంపైనా చర్చ సాగకపోవడం వల్లనూ సభ కొనసాగకపోవడం వల్లనూ ఇదంతా జరిగింది.

ఈ రోజు స్పీకర్ రెండుసార్లు మోటీపారి 2 గంటలపాటు రెండవదఫా 20 నిముషాల సేపు వాయిదా వేశారు. అయినా ఫలితం లేక పోయింది. సమావేశం తిరిగి ప్రారంభము కాగా గందరగోళం ఏర్పడింది. ఈ విధంగా సాయంత్రం 5 గంటలకు సమావేశం గత రెండవ రోజు వలెనే గందరగోళంతో ముగిసింది.

బోటు ప్రమాదంలో 60 మంది మృతి

కాబూల్, మే 4

నూడాన్‌లోని బ్లూనైల్ జిల్లాలో సేంగల్ పట్టణానికి సమీపంలోని ఒక నదిలో ఒక బోటు మునిగి నేడు 60 మంది దని పోయారు. వీరిలో పెక్కు మంది స్త్రీలు, బాల బాలికలు ఉన్నారు.

బోటులో వున్న ముగ్గురు మాత్రం ప్రాణాలను రక్షించు కున్నారు. ఈ బోటు ప్రమాదంలో కుటుంబాలకు కుటుంబాలే మృతి చెందారు.

నల్లగొండజిల్లాలో 45 మజ్దూర్లకు పని తొలగింపు ఉత్తర్వు

నల్గొండ, మే 4

నల్లగొండ సి. పట్టు డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు గత నెల 23 వ తేదీన గ్యాంగు మేలీలను పనిలోనుంచి తొలగిస్తూ ఉత్తర్వు లిచ్చారు. ఈ ఉత్తర్వు జూన్ 1 వ తేదీ నుంచి అమలులోనికి వస్తుంది.

మూసీ ప్రాజెక్టుకు చెందిన 19 మంది మజ్దూర్లకు, డిండి ప్రాజెక్టులో 1 మజ్దూర్‌కు, భీమనపల్లిలో యిద్దరు మజ్దూర్లకు. నల్లగొండ సెక్షన్‌లో ముగ్గురికి నల్లగొండ డివిజన్‌లో 20 మందికి పనితొలగింపు ఉత్తర్వులిచ్చారు

పనితొలగింపుకు సంబంధించి ప్రభుత్వం ప్రత్యేకమైన ఉత్తర్వులను జారీచేయలేదు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు యిచ్చిన ఉత్తర్వులో కారణాలను పేర్కొనలేదు.

(వి. వి.)

రోడ్ల, భవనాల నిర్మాణ కార్మికుల కనీస వేతనాల సంఘ పర్యటనా కార్యక్రమం

నల్లగొండ, మే 4

రోడ్ల, భవనాల కార్మికుల కనీస వేతనాల సంఘం ఈనెల 4, 5 తేదీలలో మహబూబ్ నగర్, 6, 7 తేదీలలో కర్నూలు, 8, 9 తేదీలలో త్రిశైలంలలో పర్యటిస్తుంది.

రోడ్ల, భవనాల నిర్మాణ కార్మికుల జీవన ప్రమాణాల్ని గురించి సాక్ష్యాధారాలను సేకరించడానికి ఈ కమిటీ పర్యటిస్తుంది.

ఈ కమిటీ అధ్యక్షులు శ్రీ కె. రామస్వామి (పదవీవిరమణ చేసిన చీఫ్ ఇంజనీరు) ఈ కమిటీలో సభ్యులు, శ్రీయులు లక్ష్మీనారాయణ (పదవీ విరమణ గావించిన అసిస్టెంటు ఇంజనీరు) బి. ధర్మలింగం (ఎ. పి. టి. యు. సి) ఎల్. బ్రహ్మానందస్వామి (ఐ. యన్. టి. యు. సి) మాదవరావు (హెచ్. యం. పి.) ఎ. సత్యనారాయణ (ట్రేడ్ యూనియన్ నిన్దు) మెంబరులు. (వి. వి.)

"వీరు మానవులా? లేక ప్రాణంఉన్న శవాలా?"

బీహారులో ప్రాణావశిష్టులై ఉన్న గ్రామ పేడితుల హృదయ విదారక స్థితి

గయ, మే 4

"వీరు మానవ మాత్రులా? లేక బ్రతికి ఉన్న శవాలా?" బీహారులోని గయ జిల్లా జెముయ్ పొరుగాలలో నేడు పర్యటించిన భారత ప్రభుత్వ ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయి నోటివుంటి ఆశ్చర్యంగా వెలువడిన మాటలు!

ఆకలితో దాహంతో, అలసటించి పోయి, కండలు ఎక్కడ చూసిన ఎండి మోడైపోయిన ప్రకృతి, నెర్రలిచ్చిన భూమి శ్రీ మొరార్జీదేశాయి వ్యక్తపరిచిన 41 మైళ్ళ దారి పొడుగునా కనుపించాయి.

స్త్రీలు, పురుషులు, పిల్లలు తిండిలేక పుల పుల మాడిపోయి బక్కచిక్కిపోయి చర్మం ఎముకలను అంటుకొని పోయిన స్థితిలో ఉన్నారు. ఎర్రని ఎండలో రోడ్డుకిరువైపులా గంజి నీళ్ళ కోసం వీరు పడిగాపులుపడి ఉంటున్నారు.

శ్రీ మొరార్జీ దేశాయితో పాటు బీహారు ఉపముఖ్యమంత్రి శ్రీ కర్పూరీఠాకూర్ (ఎస్. ఎస్.పి) బీహారు శాసన సభ ప్రతిపక్ష నాయకుడు (కాంగ్రెస్) కూడా ఉన్నారు.

శ్రీ మొరార్జీదేశాయి నేడు పాట్నాలో జరిగిన భారత నేవల్ ఫ్లాట్ సమావేశంలో బీహారరాష్ట్ర ప్రజలందరూ సమైక్యమై కనువు బాధితులను ఆదుకోవలసిందని తీవ్ర విజ్ఞప్తి సమయంలో ఏ భేదాలను విస్మరించాలని కోరారు.

పంజాబ్, బెంగాల్ ప్రజలమధ్య సామరస్యం

సంత్ ఫతేసింగ్ ప్రకటన

అమృతసర్, మే 4

బెంగాల్, పంజాబ్‌ల మధ్య సామరస్య వాతావరణ తనకలకత్తా పర్యటన విజయవంతం అయినదని అకాలీదళ్ నాయకులు సంత్ ఫతేసింగ్ నేడిక్కడ పత్రికా విలేకరులతో అన్నారు.

కలకత్తాలో తాను బెంగాల్ నాయకులను కలుసుకున్నానని తెలిపారు. కలకత్తాలో ఇటీవల జరిగిన పరిణామాలు ఇక ముందు జరగకుండా నివారించడానికి తీసుకోవలసిన ప్రాథమిక చర్యలను గురించి చర్చించానన్నారు.

ఆ సమస్యపై న్యాయ విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

సుప్రీం కోర్టుకు ఆంధ్రప్రభ యజమానుల అప్పీలు

న్యూఢిల్లీ, మే 4

ప్రత్యేకపారిశ్రామిక ట్రిబ్యునల్(మద్రాసు) 31-7-1963 న ఇచ్చిన అవార్డును సవాలు చేస్తూ ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్స్ ప్రయివేటు లిమిటెడ్, ఆంధ్రప్రభ లిమిటెడ్ మేనేజిమెంటులు దాఖలుచేసిన అప్పీళ్ళను నేడు సుప్రీంకోర్టు కొట్టివేసింది.

ఎక్స్‌ప్రెస్ న్యూస్‌పేపర్సు ఉద్యోగులు చేసిన అప్పీలును కోర్టు తోసిపుచ్చింది.

ఆంధ్రప్రభ గ్రూపునకు చెందిన తెలుగు పత్రికలను ఆంధ్రప్రభ ప్రైవేటు లిమిటెడ్ (విజయవాడ) పేర నూర్చినప్పుడు కార్మికులకు, మేనేజిమెంటుకు మధ్య వివాదం ఏర్పడింది.

ఈ సందర్భంగా ఆ పత్రికా కార్యాలయాల్లో సమ్మె జరిగింది. యజమానులు లాకౌట్ ప్రకటించారు. ఆ తర్వాత మద్రాస్ ప్రభుత్వం వివాదాన్ని పారిశ్రామిక ట్రిబ్యునల్‌కు నివేదించింది.

డెహ్రాడూన్ వద్ద గూడ్సు రైలు ప్రమాదం

5 గురి మృతి

డెహ్రాడూన్, మే 4

ఇక్కడికి సమీపంలోనున్న రోహాలపట్టణ నీటి ఉదయం 15 వాగన్లలోనున్న గూడ్సు ప్రమాదం సంభవించి ఫలితంగా 5 గురు మృతిచెందారు. మృతి చెందిన వారిలో అధికారులు కూడా ఉన్నారు.

గాయపడిన మరొక నలుగురిని ఆస్పత్రిలో చేర్చారు.

హాకీ ఫైనల్స్ పోటీలో స్పెయిన్ పై భారత్ గెలుపు

మాడ్రిడ్, మే 5

నిన్న ఇక్కడ జరిగిన అంతర్జాతీయ హాకీ టోర్నమెంటు ఫైనల్స్‌లో భారత ఒలింపిక్ హాకీ ఛాంపియన్‌లు స్పెయిన్ పై 1-0 స్కోరుతేడాతో గెలిచారు

ఆట ప్రారంభమైన కొద్ది నిముషాలలోనే సెంటర్ ఫార్వర్డ్ బల్బీర్‌సింగ్ (రైల్వేస్) అతి సులభంగా ఒక గోల్ చేశాడు.

ఈ హాకీ టోర్నమెంటులో ఎనిమిది దేశాలు పాల్గొన్నాయి.

ఇండియన్ ఆటగాళ్ళు తమ క్రీడా చాతుర్యంతో ఆడారు. స్పానిష్ ఆటగాండ్రు కూడా కట్టుదిట్టంగానే ఆడినందువల్ల ఎక్కువ గోల్సు చేయలేక పోయారు.

విజయవాడలో చదరంగం పోటీలు

విజయవాడ ఆంధ్రజిల్లా గ్రౌండ్సులో జరుగుతున్న ఆంధ్ర చదరంగం పోటీలో నిన్న జరిగిన అయిదవ రౌండులో శ్రీ కె. శ్రీనివాసరావు(రాజమండ్రి)పై శ్రీ ఎ. రామకోటేశ్వరరావు (ఏలూరు) 4½ పాయింట్లను గెల్చుకున్నారు.

కృష్ణన్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరిక

ఇటలీలో జరుగుతున్న అంతర్జాతీయ టెన్నిస్ టోర్నమెంటు పోటీలలో నిన్న జరిగిన పురుషుల సింగిల్స్ క్వార్టర్ ఫైనల్స్‌లో భారత డేవిస్‌కప్ ఆటగాడు ఆర్. కృష్ణన్ విజయం సాధించాడు. ఇటాలియన్ క్రీడాకారుడు జి. టొలాన్నా పై 6-4, 7-5 స్కోరు తేడాతో గెలుపొందాడు.

నెహ్రూ స్మారక వాలీబాల్ పోటీలు

హైదరాబాద్, మే 5

అఖిల భారత నెహ్రూ స్మారక వాలీబాల్ ఛాంపియన్ ద్వితీయ వార్షిక పోటీలను నిర్వహించడానికి, రాష్ట్ర వాలీబాల్ సంఘ ప్రధాన కార్యదర్శికి భారత వాలీబాల్ సమాఖ్య కార్యదర్శి శ్రీ హెచ్. పి. చక్రవర్తి అనుమతించారు. ఈ నెల 14 వ తేదీనుంచి 28 వ తేదీవరకూ విక్టరీ ప్లే గ్రౌండ్సులో జరుగుతాయి.

సభలు-సమావేశాలు

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా కమ్యూనిస్టు పార్టీ సర్వ సభ్య సమావేశము 8-5-67, నడుదయం 9 గంటలకు హుజూర్ నగర్‌లో జరుగుతుంది. ఈ సమావేశములో భారత కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్ర రాజేశ్వరరావు పాల్గొని, ఇటీవలి జనరల్ ఎన్నికల అనంతర పరిణామాలను, జాతీయ సమితి నిర్ణయాలను వివరిస్తారు.

* * *

నెల్లూరుజిల్లా, కావలి తాలూకా కమ్యూనిస్టు సమితి సమావేశం కావలిలో 7-5-67 తేదీన ఆదివారం ఉదయం 10 గంటల నుండి ప్రారంభింపబడుతుంది.

* * *

బందరు తాలూకా పట్టణ కమ్యూనిస్టు పార్టీ సమన్వయ కమిటీ సమావేశం 7-5-67 తేదీ ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు బందరు కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంలో జరుగుతుంది. జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ దాసరి నాగభూషణరావు, కార్యదర్శివర్గ సభ్యులు శ్రీ చంద్ర రామలింగయ్య హాజరవుతారు.

* * *

ఆయుర్వేద ప్రకృతి వైజ్ఞానిక మహాసభ 7-5-67 తేదీ ఆదివారం సాయంత్రం నాలుగు గంటలకు ప. గో. జిల్లా భీమవరం శ్రీ రామకృష్ణ ప్రకృతి ఆశ్రమములోనుండు ఈ మహాసభ జరుగుతుంది మహాసభ ప్రారంభకులు శ్రీ గాదిరాజు జగన్నాథరాజు. మహాసభ అధ్యక్షులు డాక్టర్ : జి. సూర్యనారాయణరావు ఆయుర్వేద బి ప్రసిడెంట్.)

హైదరాబాద్, మే 4

ఆయుర్వేద బోర్డువారు యిక్కడ నూతనంగా నిర్మించిన ధన్వంతరి భవన్‌ను ముఖ్యమంత్రి శ్రీ రాజు బ్రహ్మానందరెడ్డి నేడు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు రాష్ట్ర వైద్య శాఖామంత్రి శ్రీ పి. వి. నరసింహారావు అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భవనములు మరియు రహదార్లు నిర్మాణ శాఖ

టెండరు నోటీసు

నెం. 13. తేదీ 26-4-67

దిగువ నుదహరించబడిన పనులకు సీలు వేసిన టెండర్లు రిజిస్టర్డు 'ఏ' క్లాసు కంట్రాక్టర్లు మరియు తత్సమానమైన కంపెనీలవద్ద నుండి నిర్ణీతఫారములో కోరబడుచున్నవి. కంట్రాక్టర్లు తమ టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు, ఇ.యస్.జి. సర్కిల్, ఎన్. సి. గార్డెన్సు హైదరాబాద్-4 నందుగల ఆఫీసును 5-6-67 వ తేదీ సాయంత్రం 3 గంటలలోగా వచనవలయును. మరియు టెండర్లు అదేరోజున సాయంత్రం 3 గంటలకు హాజరయిన టెండరుదార్లు లేక వారి ప్రతినిధుల సమక్షమున తెరువబడును.

టెండరు పత్రములకొరకు దరఖాస్తులు 30-5-67 వ తేదీ వరకు తీసుకొనబడును. మరియు టెండరు పత్రములు 31-5-67 నుండి 3-6-67 వరకు ఇవ్వబడును.

క్రమ సంఖ్య	పని పేరు	పని విలువ	ధరావత్తు సొమ్ము	టెండరు పత్రముల వెల	పని గడువు	ఇ. ఇ. గారి పేరు
1.	యమ్మిగనూరు గూడూరు రోడ్డునకు 24/0 నుండి 31/0 కిలోమీటర్ స్పెషల్ రిపేర్స్ చేయుటకు	రు. 84,360/-	రు. 2113/-	రు. 10.20 పై.	6 నెలలు	ఇ. ఇ. (ఆర్&బి) కర్నూలు
2.	కాల్వ చేతంచెర్ల గొల్ల గుట్ట రోడ్డునకు 12/0 నుండి 16/0 కిలోమీటర్ స్పెషల్ రిపేర్స్ చేయుటకు	రు. 58,200/-	రు. 1455/-	రు. 10.20 పై.	4 నెలలు	ఇ. ఇ. (ఆర్&బి) కర్నూలు

[సం] వై. పద్మనాభం,

సూపరింటెండింగ్ ఇంజనీర్,

(రహదారులు మరియు భవనములు)

ఇ.యస్.జి. సర్కిల్, హైదరాబాద్.

క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లుగా శిక్షణ

దిగువ తెలియపర్చబడిన వృత్తులలో క్రాఫ్ట్ ఇన్‌స్ట్రక్టర్లుగా శిక్షణకు, కలకత్తా, బొంబాయి, మద్రాసు, కాన్పూరు, హైదరాబాదు, లూధియానా, కర్జన్‌రోడ్ న్యూఢిల్లీలోను ఇన్‌స్ట్రక్టర్లకు CTI ఐ భారత ప్రభుత్వ కార్మిక మరియు ఉద్యోగావకాశాలశాఖ వారిచే స్థాపించబడినవి.

కలకత్తా & బొంబాయి	మద్రాసు, కాన్పూర్, హైదరాబాద్ & లూధియానా
1. కార్పెంటర్	1. ఎలక్ట్రీషియన్
2. డ్రాఫ్ట్సుమన్ (సివిల్)	2. ఫిట్టరు
3. డ్రాఫ్ట్సుమన్ (మెకానికల్)	3. ఫైర్‌మన్
4. ఎలక్ట్రీషియన్	4. మెకానిక్
5. ఫిట్టరు	5. మోటారు మెకానిక్
6. గ్రైండరు	6. మౌల్డరు
7. ఇన్‌స్ట్రుమెంటు మెకానిక్	7. టర్నరు
8. మెషినిస్ట్	8. వెల్డరు
9. మోటారు మెకానిక్	9. కటింగ్ & టైలరింగ్
10. మౌల్డరు	10. ఫ్యాన్సీ & వర్నిషింగ్ పాట్రిక్స్ పేంటింగ్
11. పాట్రన్ మేకర్	11. తోలు వస్తువులు తయారీ
12. టర్నర్	
13. వెల్డరు	

(పురుషులకు మాత్రమే)

కలకత్తా & మద్రాసు : (1) కమ్మరి. (2) షీటు మెటలు వర్కరు. కర్జన్‌రోడ్ న్యూఢిల్లీ (స్త్రీలకు మాత్రమే) : (1) కటింగ్ & టైలరింగ్, (2) ఎంబ్రాయిడరీ & కుట్టు పని. శిక్షణాకాలము ఒక సంవత్సరము. 1-8-1967 నుండి ప్రారంభమగును.

శిక్షణలో పాస్ అయినవారికి. సేవగల్ కౌన్సిల్ ఫర్ ట్రైనింగ్ ఇన్ ఒకేషనల్ ట్రేడ్స్, గవర్నమెంటు ఆఫ్ ఇండియా. మినిస్ట్రీ ఆఫ్ లేబర్, employment & రిహాబిలిటేషన్ వారిచే వృత్తి నైపుణ్య సర్టిఫికేట్లు యివ్వబడును. కోర్సు పూర్తయిన తర్వాత, శిక్షణలోయిచే చేతనవారంతా దేశమంతటా నియమించబడుతున్న I. T. I. / సెంటర్సులలో ఇన్‌స్ట్రక్టర్లుగా నియమితులగుటకు అర్హులు. మెట్రిక్యులేటు మరియు గుర్తింపబడిన డిప్లొమాలో పాస్ అయినవారు లేదా వృత్తి సర్టిఫికేటులు కలిగినవారు ప్రత్యక్షమైనవారు పున్నవారు మాత్రమే దరఖాస్తు చేయవలయును. దరఖాస్తులు, అట్టి చేయబడిన సర్టిఫికేట్లతో సహా దరఖాస్తుదారులు ఏ సెంటరులో చేరదలచుకున్నారో ఆ సెంటరు ప్రిన్సిపాల్ ఆఫ్ ది CTI వారికి పంపాలి. ప్రాస్పెక్టస్, దరఖాస్తు ఫారము కావలసినవారు స్వంత చిరునామా కలిగి స్టాంపువేయని కవరు 23 సెం × 10 సెం. సైజుతో ఆయా CTI ప్రిన్సిపాల్స్‌కు పంపాలి. సెంట్రల్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్ కర్జన్‌రోడ్, న్యూఢిల్లీలో చేరదలచుకున్న స్త్రీ అభ్యర్థినులు దరఖాస్తు పారముకొరకు ప్రిన్సిపాల్, CTI ఫర్ వుమెన్ ఇన్‌స్ట్రక్టర్స్, కర్జన్‌రోడ్, న్యూఢిల్లీవారికి దరఖాస్తు చేయాలి.

ప్రవేశమునకు దరఖాస్తుచేయు తుది గడువు : 31-5-1967.

DA – 591 (2) / 67



ధనము యొక్క మొక్కలు

తాను నర్సరీయా. ఏతి రనము యొక్క మొక్కలు నందు నందు నందుయోగలదు.

కాని దానికొరకు తిప్పోస్కార్ ఇంజిన్ నందుగా తిప్పు వుయోగాని అది గ్యారంటీగా పని పోయినంత వీటిని అంగడాలు చేయును అంతే కలవ ఆహార పంటలలోనూ రనమును తేలార్చే కంద్లను కాయగూరలనుకూడా ఏతి పంటియోగ్ కన్నను.

కిర్లోస్కర్ ఇంజిన్ పంపింగ్ సెట్ 5 హా. వ.

అన్ని వివరములకు వీరికివ్రాయండి:

కిర్లోస్కర్ బ్రదర్స్, లిమిటెడ్

కిర్లోస్కర్‌వాడి, జిల్లా: సాంగ్లీ

బ్రాంచి ఆఫీసు: మెసర్సు కిర్లోస్కర్ బ్రదర్స్ లిమిటెడ్.

336/2 & 3, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్. (ఆం. ప్ర.)

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ క